


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1


RNI-APTEL/2012/46499

సంపుటి :14 | సంచిక :93 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 02-04-2026 | పేజీలు :12 | వెల :03/-


ఢిల్లీ శుభారంభం



## అమరావతి అజేయం అజరామరం -సీఎం చంద్రబాబు



అమరావతి, ఏప్రిల్ 1: అమరావతి చట్టబద్ధత బిల్లుకు సహకరించిన కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాకు సీఎం చంద్రబాబు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని అన్నారు. లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు.చంద్రబాబు ట్వీట్...ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

## రాజధాని అమరావతి బిల్లుకు లోక్ సభ ఆమోదం -ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్



అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలు బలమైన గుణపాఠం నేర్పిస్తారని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తోడ్పాటును అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపడంతో ఏపీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలంతా గర్వించే క్షణాలివని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందని.. లోక్ సభలో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్ చేశారు.లోక్ సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది పౌరులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా.

## కాజీపేట రైల్వే డివిజన్ కోసం కేటీఆర్ లేఖ



హైదరాబాద్, ఏప్రిల్ 01: తెలంగాణలో కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖను పార్టీ ఎంపీల బృందం స్వయంగా కేంద్ర మంత్రికి అందజేయగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. కేటీఆర్ తన లేఖలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో జరుగుతున్న పునర్వ్యవస్థీకరణ కారణంగా సికింద్రాబాద్ డివిజన్‌పై పనిభారం విపరీతంగా పెరిగిందని పేర్కొన్నారు.

## గద్దర్‌పై వ్యాఖ్యలపై కొండా సురేఖ ఆగ్రహం



హైదరాబాద్, ఏప్రిల్ 01 కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్‌లో గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను తెలంగాణ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా ఖండించారు. గద్దర్‌ను నక్సల్ భావజాలంతో అనుసంధానం చేయడం అనుచితమని ఆమె పేర్కొన్నారు. కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజాయుద్ధ నౌకగా పేరుగాంచిన గద్దర్ తన పాటల ద్వారా తెలంగాణ ఉద్యమానికి అపారమైన స్ఫూర్తినిచ్చారని తెలిపారు. తరతరాల ప్రజల్లో చైతన్యం రగిలించిన గొప్ప సాంస్కృతిక చిహ్నంగా గద్దర్ నిలిచారని ఆమె గుర్తుచేశారు.రాజకీయ దృక్పథాన్ని ప్రతిబింబిస్తోందని కొండా సురేఖ విమర్శించారు.

## మహాలక్ష్మి పథకం విజయగాథ



హైదరాబాద్, ఏప్రిల్ 01 తెలంగాణ రాష్ట్రంలో మహిళల సాధికారత దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ పథకం విశేష ఫలితాలను ఇస్తోంది. ఈ పథకం ద్వారా మహిళలు స్వేచ్ఛగా ప్రయాణించే అవకాశాన్ని పొందుతూ, వారి రోజువారీ జీవన విధానంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించడంపై దృష్టి పెట్టింది. ప్రభుత్వం ప్రకటించిన వివరాల ప్రకారం, ఇప్పటివరకు మహిళలు సుమారు 290 కోట్ల సార్లు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించారు.

## భారత్‌లో ఒరాకిల్ 12వేల ఉద్యోగులపై వేటు

ప్రపంచ వ్యాప్తంగా 30వేల మంది తొలగింపు

నెల రోజుల్లో మరోసారి ఉద్వాసనలు




న్యూయార్క్ : అమెరికాకు చెందిన ఐటి దిగ్గజం ఒరాకిల్ ప్రపంచవ్యాప్తంగా సుమారు 30,000 మంది ఉద్యోగులను తొలగించింది. సంస్థాగత మార్పులలో భాగంగా భారత్‌లోనూ సుమారు 12,000 మంది సిబ్బందిని తొలగించినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. ఒరాకిల్ భారీ ఆదాయాలను ఆర్జిస్తున్నప్పటికీ మరింత పొదుపు చర్యల్లో భాగంగా వేలాది మంది ఉద్యోగులను రోడ్డున పడెయ్యడం ఇప్పుడు టెక్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. దేశంలో ఉన్న మొత్తం 30,000 మంది సిబ్బందిలో దాదాపు 40 శాతం మంది ఈ నిర్ణయం వల్ల ప్రభావితమయ్యారు. ఏడాది సర్వీసు పూర్తి చేసిన వారికి 15 రోజుల జీతం అదనంగా రెండు నెలల జీతం టాప్‌అప్‌గా ఆఫర్ చేసింది. కంపెనీ నుండి ఎటువంటి వివాదం లేకుండా స్వచ్ఛందంగా రాజీనామా చేసే వారికి మాత్రమే ఈ ప్యాకేజీ వర్తిస్తుందని షరతు విధించడం మరింత ఆందోళనకరం. ఈ తొలగింపుల ద్వారా 10 బిలియన్ డాలర్ల (రూ.93వేల కోట్లు) వరకు నగదును ఆదా చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. 2025 మే నాటికి ఒరాకిల్ మొత్తంగా 1,62,000 మంది ఉద్యోగులను కలిగి ఉంది.

## భారీగా పెరిగిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 19కేజీల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర భారీగా పెరిగింది. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలైన ఇండియన్ ఆయిల్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం పలు మార్కెట్లలో సిలిండర్ ధరను రూ.200కు పెంచాయి. బుధవారం ఉదయం నుండి ఈ ఉత్తర్వులు అమల్లోకి రానున్నాయని తెలిపాయి. పెంచిన ధరతో కమర్షియల్ గ్యాస్ ధర రూ.2,321కి చేరింది. గృహ అవసరాలకు వినియోగించే 14.2 కేజీల సిలిండర్ ధరలు మాత్రం యథాతథంగా ఉన్నాయని తెలిపింది. గృహ వినియోగ సిలిండర్ ధరను చివరిసారిగా మార్చి7న రూ.60 పెంచిన సంగతి తెలిసిందే. దీంతో గృహవినియోగ సిలిండర్ ధర రూ.965కి చేరింది.

## ఎక్సైజ్ పాలసీ కేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



న్యూఢిల్లీ : ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురైంది. ఈ కేసుకు సంబంధించి ఇడి సమన్లు జారీ చేసినా కేజ్రీవాల్ విచారణకు హాజరు కాలేదు. దీంతో ట్రయల్ కోర్టు ఆయనను నిర్దోషిగా ప్రకటించింది. కేజ్రీవాల్‌ని నిర్దోషిగా ప్రకటించడాన్ని ఇడి సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. బుధవారం ఇడి పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కేజ్రీవాల్‌కు నోటీసులు జారీచేసింది. కాగా, ఇడి పిటిషన్‌పై జస్టిస్ స్వర్ణకాంత శర్మ నేతృత్వంలోని ఏకసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. న్యాయవాది జొహెబ్ హుస్సేన్ ఇడి తరఫున వాదనలు వినిపించారు. కేజ్రీవాల్‌కు ముందుగానే నోటీసులు ఇచ్చినా ఆయన తరఫున ఎవరూ హాజరుకాలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కేజ్రీవాల్‌ను నిర్దోషిగా ప్రకటించడం ద్వారా ట్రయల్ కోర్టు తీవ్రమైన తప్పిదం చేసిందని వాదించారు.

## తమిళనాడు మంత్రిపై క్రిమినల్ విచారణపై సుప్రీం స్టే



న్యూఢిల్లీ : అక్రమాస్తుల కేసులో తమిళనాడు మంత్రి, డిఎంకె ప్రధాన కార్యదర్శి దురైమురుగన్‌పై కొనసాగుతున్న క్రిమినల్ విచారణలపై సుప్రీంకోర్టు బుధవారం స్టే విధించింది. మద్రాస్ హైకోర్టు ఉత్తర్వుకు వ్యతిరేకంగా దురైమురుగన్ పిటిషన్‌ను విచారించిన జస్టిస్ బి.వి.నాగరత్న నేతృత్వంలోని ధర్మాసనం తమిళనాడు ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. తదుపరి విచారణను ఏప్రిల్ 20కి వాయిదా వేసింది. 1996 నుండి 2001 మధ్య కాలంలో పిడబ్ల్యుడి మంత్రిగా ఉన్న సమయంలో దురైమురుగన్ తన పేరుతోనూ, బంధువుల పేర్లతోనూ రూ.3.92కోట్ల విలువైన ఆదాయానికి మించిన ఆస్తులను కలిగి ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తాయి. 2002లో అవినీతినిరోధక చట్టం కింద ఆయనతో పాటు భార్య, సోదరుడు (ప్రస్తుతం వెల్లూరు లోక్‌సభ సభ్యుడి గా ఉన్న) డి.ఎం.కతిర్ ఆనంద్, కోడలు కె.సంగీతలపై కేసు నమోదైంది. అనంతరం ప్రత్యేక న్యాయస్థానం వారిని నిర్దోషులుగా విడుదల చేసింది.

## రూ.82,450 కోట్ల మార్కెట్ రుణాలు




అమరావతి : ఆర్థిక సంవత్సరం ముగిసిపోయింది. 12 నెలల కాలంలో భారీగా రుణాలు సేకరించడం ద్వారానే వ్యయాన్ని గట్టెక్కగలిగారు. ఏడాది మొత్తానికి బహిరంగ మార్కెట్ రుణాల ద్వారా ఏకంగా రూ.82 వేల కోట్లకు పైగా సేకరించడం విశేషం. ఈ మేరకు వార్షిక లెక్కలు అందుబాటులోకి వచ్చాయి. వీటి ప్రకారం ప్రతినెలా తొలి, చివరి వారాల్లోనే ఎక్కువగా నిధులు సేకరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో బహిరంగ మార్కెట్ సెక్యూరిటీల వేలం ద్వారా రూ.80 వేల కోట్ల వరకు రుణాలు తీసుకోవాలని బడ్జెట్లో ప్రతిపాదించగా, చివరకు రూ.82,450 కోట్లు సేకరించారు. అయితే తాజాగా 2026-27 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ పత్రాల్లో మాత్రం రూ.79 వేల కోట్లే సేకరించినట్లు చూపించగా, రిజర్వ్ బ్యాంకు పత్రాల్లో మాత్రం రూ.82 వేలకోట్లకు పైగా తీసుకున్నట్లు పేర్కొనడం గమనార్హం.

# నంద్యాల 6వ వార్డు లో పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఏ పి ఎస్ ఎం ఎఫ్ సి చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణంలోని స్థానిక ఆరవ వార్డు నందు ఈరోజు నంద్యాలలో నిర్వహించిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మరియు టిడిపి పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన పింఛన్ లబ్ధిదారులను కలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అలాగే, పేద మరియు బలహీన వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలిటెక్నిక్ కళాశాలకు పుస్తకాలు బహుకరణ

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 01 (పల్లె వెలుగు):**



స్థానిక పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక విజ్ఞానాన్ని అభ్యసించే విద్యార్థులు మాతృభాషలోని మాధుర్యాన్ని, సాహిత్య విలువలను కూడా పెంపొందించుకోవాలని ప్రముఖ రచయిత కొప్పుల ప్రసాద్ ఆకాంక్షించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గ్రంథాలయానికి ఆయన తాను స్వయంగా రచించిన పుస్తకాలను విరాళంగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్ పుస్తకాలను స్వీకరించి, రచయితను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ.. "సాంకేతిక విద్యార్థులకు తెలుగు భాషపై అవగాహన ఉండటం ఎంతో అవసరం. సాహిత్యం కేవలం వినోదం కోసం మాత్రమే కాదు, అది విద్యార్థులలో సామాజిక స్పృహను పెంపొందించి, ఉన్నతమైన వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుంది" అని పేర్కొన్నారు. విద్యార్థులు పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం ప్రిన్సిపాల్ శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రయోజనం కోరి తమ కళాశాల గ్రంథాలయానికి పుస్తకాలను బహుకరించిన రచయితకు కృతజ్ఞతలు తెలిపారు.

# యంగ్ ఇండియా పాఠశాలలు, ఏటీసీ కళాశాలలపై సమీక్ష

- స్థల సమీకరణ వేగవంతం చేయాలని కలెక్టర్ అంకిత్ ఆదేశాలు
- అనుమతుల జారీ ప్రక్రియలో ఆలస్యం వద్దని సూచన
- విద్యా రంగ అభివృద్ధికి కీలక ప్రాజెక్టులుగా గుర్తింపు




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 పల్లె వెలుగు**

జిల్లాలో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు, ఏటీసీ కళాశాలల నిర్మాణానికి సంబంధించిన స్థల సమీకరణ, అనుమతుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అంకిత్ సమీక్ష నిర్వహించారు. ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, స్థల సమీకరణ ప్రక్రియను వేగవంతం చేసి, అవసరమైన అన్ని అనుమతులను ఎలాంటి ఆలస్యం లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. విద్యా రంగ అభివృద్ధిలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. శాఖల మధ్య సమన్వయం పెంచి అనుమతుల జారీ ప్రక్రియలో ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే పరిష్కరించి పనులను ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు స్పష్టం చేశారు.

# కాళ్ళలో రక్తనాళాల బ్లాకేజ్: సకాలంలో గుర్తించకపోతే ప్రాణాపాయం - యశోద హాస్పిటల్స్ నిపుణులు

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**



గుండెకు సంబంధించిన రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడితే అది గుండెపోటుకు దారితీస్తుందని అందరికీ తెలుసు. అయితే, కాళ్ళకు రక్తాన్ని సరఫరా చేసే నాళాల్లో కూడా ఇలాంటి అడ్డంకులు ఏర్పడవచ్చని, దీనిని నిర్లక్ష్యం చేస్తే కాళ్ళు తీసివేయడమే కాకుండా ప్రాణాపాయం కూడా సంభవించవచ్చని యశోద హాస్పిటల్స్ (హైటెక్ సిటీ) వాస్కులర్ సర్జన్ డాక్టర్ శ్రీకాంత్ రాజు హెచ్చరించారు. యశోద హాస్పిటల్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్ గురించి పలు కీలక విషయాలను వెల్లడించారు. అంటే ఏమిటి? శరీరంలోని రక్తనాళాల గోడల్లో కాల్షియం, కొవ్వు పేరుకుపోవడం వల్ల నాళాలు ఇరుకుగా మారి రక్త ప్రసరణకు అంతరాయం ఏర్పడుతుంది. గుండె రక్తనాళాల్లో ఇలా జరిగితే 'కరోనరీ ఆర్టరీ డిసీజ్' అని, కాళ్ళ రక్తనాళాల్లో జరిగితే 'పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్' అని అంటారని ఆయన వివరించారు. ముఖ్యమైన లక్షణాలు: ఈ వ్యాధిని మూడు దశల్లో గుర్తించవచ్చని డాక్టర్ తెలిపారు: నడిచేటప్పుడు నొప్పి : నడిచేటప్పుడు పిక్కలు, తొడల భాగంలో విపరీతమైన నొప్పి రావడం, ఆగగానే తగ్గడం. విశ్రాంతి సమయంలో నొప్పి : ఏ పని చేయకపోయినా, పడుకున్నప్పుడు కూడా పాదాల్లో భరించలేనంత నొప్పి రావడం. ఇది రోగి నిద్రపోనివ్వకుండా, తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. గ్యాంగ్రీన్ : రక్త ప్రసరణ పూర్తిగా నిలిచిపోయి పాదాలు నల్లగా మారడం, పుండ్లు పడటం మరియు దుర్వాసన రావడం. డయాబెటిస్ రోగులకు హెచ్చరిక: మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారిలో 30 శాతం మందికి ఈ ప్యాడ్ వచ్చే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. సరైన సమయంలో చికిత్స తీసుకోకపోవడం వల్ల వేళ్లు, పాదాలు లేదా మోకాలి వరకు కాళ్లను తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అధునాతన చికిత్సలు: యశోద హాస్పిటల్స్‌లో దీనిని గుర్తించడానికి యాంకిల్ బ్రాచియల్ ఇండెక్స్ జు యాంజియోగ్రామ్ వంటి పరీక్షలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ తెలిపారు. గుండెకు ఏ విధంగా బైపాస్ సర్జరీ లేదా స్టంట్ వేస్తారో, అదే విధంగా కాళ్లకు కూడా బైపాస్ సర్జరీ, బెలూన్ యాంజియోప్లాస్టీ ద్వారా రక్త ప్రసరణను పునరుద్ధరించవచ్చని వివరించారు. లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులను సంప్రదించడం ద్వారా కాళ్ళను, ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన సూచించారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజా అభిప్రాయాన్ని మెరుగుపరచాలి

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**



ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రజల సంతృప్తిని ప్రధాన లక్ష్యంగా తీసుకొని జిల్లాలకు, అధికారులకు ర్యాంకింగ్‌లు ఇవ్వబడుతున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా ప్రజాభిప్రాయం (పబ్లిక్ పర్సెప్షన్) పెంపుపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని సంక్షేమ పథకాలలో కనీసం 80 శాతం నుండి గరిష్టంగా 95 శాతం వరకు ప్రజా సంతృప్తి సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారుల నుంచి ఫీడ్‌బ్యాక్ సేకరిస్తున్నప్పటికీ ప్రజా సంతృప్తి స్థాయి ఎందుకు పెరగడం లేదని ప్రశ్నించారు. జిల్లాలోని వివిధ శాఖల పనితీరు, ఎకనామిక్ కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లు (కె.పి.ఐ లు) నమోదు, శాఖల మధ్య సమన్వయం, డేటా నమోదు ఖచ్చితత్వం, లక్ష్యాల సాధనపై స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. కె.పి.ఐ ల నమోదు విషయంలో నిర్లక్ష్యం అస్సలు ఉండకూడదని, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని శాఖలు 'ఎ' లేదా 'ఎ+' గ్రేడ్‌లు సాధించేలా కృషి చేయాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ పనితీరును సమీక్షిస్తూ, రబీ వరి ఉత్పత్తిలో లక్ష్యాన్ని మించి సాధించారని, మొక్కజొన్న పంటలో కూడా మంచి ఫలితాలు వచ్చాయని, మినుముల ఉత్పత్తిలో లక్ష్యాన్ని చేరుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. మామిడి దిగుబడులు ఏప్రిల్ నుండి జూన్ వరకు నమోదయ్యే నేపథ్యంలో వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగులో లక్ష్య సాధన ఉన్నప్పటికీ గ్రేడ్ తగ్గడం పట్ల కలెక్టర్ ప్రశ్నించారు. హార్టికల్చర్ పరిధిలో స్వీట్ ఆరెంజ్, టమోటా, బెండ, బీన్స్, అరటి, చెరకు వంటి పంటల ఉత్పత్తి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు. సెరికల్చర్ విభాగం పట్టు గూళ్ల ఉత్పత్తిలో 'ఎ' గ్రేడ్ సాధించడం సంతోషకరమని అన్నారు. పశుసంవర్ధక శాఖలో పాలు, మాంసం ఉత్పత్తిలో లక్ష్యాలను మించి సాధించి 'ఎ+' గ్రేడ్ పొందడం అభినందనీయమని, గుడ్ల ఉత్పత్తిలో లోటును అధిగమించాలని సూచించారు. మత్స్యశాఖలో ఫిషింగ్, ఆక్వాకల్చర్ ఉత్పత్తి వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. విద్యుత్ ఉత్పత్తి, వినియోగంలో జిల్లా 'ఎ' మరియు 'ఎ+' గ్రేడ్‌లలో ఉందన్నారు. గనులు మరియు ఖనిజాల విభాగంలో సున్నపు రాయి వంటి ఖనిజాల ఉత్పత్తిని లక్ష్యాలకు మించి పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు ( ఎస్ డి జి ఎస్) సంబంధించిన సూచికలను కూడా కె.పి.ఐ ల్లో భాగంగా పరిగణించాలని పేర్కొన్నారు. స్త్రీ-శిశు సంక్షేమం, పోషకాహార లోపం తగ్గింపు, ఏటీఎం ల సంఖ్య, నేరాల తగ్గింపు వంటి అంశాల డేటాను సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. మెడికల్, హెల్త్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ వంటి విభాగాలు డేటా నమోదు ఆలస్యం చేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రజాభిప్రాయం మెరుగుపరచడం, కె.పి.ఐ ల ఖచ్చితమైన నమోదు, డాక్యుమెంట్ల అప్‌లోడింగ్, వాట్సాప్ సేవల విస్తరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం..డోన్ ఎమ్మెల్యే కోట్ల

**పల్లె వెలుగు -ప్యాపిలి**



నిరుపేదల ముఖాల్లో చిరునవ్వులు పూయించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఊటకొండ గ్రామంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డోన్ ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి గ్రామస్థులు బ్రహ్మరథం పట్టారు. అధికారులు, నాయకులతో కలిసి ఆయన నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లారు. లబ్ధిదారుల చేతికి పింఛన్ నగదును అందజేసి, వారి యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు.

వృద్ధులు, వికలాంగులతో ముచ్చటించి, ప్రభుత్వ సాయం సకాలంలో అందుతోందా లేదా అని ఆరా తీశారు. ఎమ్మెల్యే స్వయంగా తమ ఇంటికి రావడంతో లబ్ధిదారులు ఆనందబాష్పాలతో కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం పేదల పక్షపాతి అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి పింఛన్ మీ భరోసా ప్రతి రూపాయి మీ అండ పేదల కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. సంక్షేమ ఫలాలు కులమతాలకు అతీతంగా ప్రతి ఇంటికి చేరవేయడమే మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ అనేది కేవలం డబ్బు మాత్రమే కాదు, అది వృద్ధులకు, వికలాంగులకు ప్రభుత్వం ఇచ్చే ఒక భరోసా. నియోజకవర్గ అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని, సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు. ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని అధికారులను ఆదేశించారు. డబ్బులను అందుకున్న వృద్ధులు, వికలాంగులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కోట్లకు ధన్యవాదాలు తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పింఛన్ల పంపిణీ పారదర్శకంగా, గౌరవప్రదంగా జరుగుతోందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వలసల రామకృష్ణ,టి శ్రీనివాసులు,టిడిపి మండల అధ్యక్షులు మెట్టుపల్లి సుదర్శన్, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్,ఉపాధి ఏపీఓ శ్రీవిద్య, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ప్రతాప్,రామదాసు నాయకులు,అధికారులు పాల్గొన్నారు.

# నారాయణపురం లో డి .ఎం.హెచ్.ఓ వెంకటరమణ





### గిరిజన మహిళకు ప్రోత్సాహకం

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 1:**

నంద్యాల జిల్లా ఆరోగ్య వైద్యాధికారి వెంకటరమణ బుధవారం మధ్యాహ్నం బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో వైద్య శాఖకు సంబంధించిన వివిధ రికార్డులను డిఎంహెచ్వో పరిశీలించారు. ఏ బి హెచ్ ద్వారా ప్రతి గర్భవతికి అభా కింద లింకు అయిందా లేదా అన్న విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. బుధవారం తెల్లవారుజామున నారపురెడ్డి కుంటకు చెందిన వెంకటమ్మ అనే గిరిజన మహిళలకు మహిళ కు ఏడవ కాన్పు చేశారు. సందర్భంగా ఆమె ఆరోగ్య పరిస్థితులను గురించి డి .ఎం.హెచ్ అడిగి తెలుసుకున్నారు. గిరిజన మహిళలకు ప్రోత్సాహం కింద రెండు వేల రూపాయల నగదును డిఎంహెచ్వో వెంకటరమణ స్వయంగా అందజేశారు. గర్భకోశ క్యాన్సర్ వ్యాధులు రాకుండా 19 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారికి వ్యాక్సిన్ వేసే విధానాన్ని గురించి వైద్య సిబ్బందితో వాకబు చేశారు. అనంతరం డిఎంహెచ్వో నారపురెడ్డి గుంట చెంచుగూడెం ని సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ ఇటీవల లాంచ్ చేసిన మీ ఇంటికి మీ డాక్టర్ ప్రోగ్రామ్ను పరిశీలించారు. మీ ఇంటికి మీ డాక్టర్ వాహనంలో సరియైన వైద్య సిబ్బంది ఉన్నారా లేదా అన్న విషయాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. వేసవికాలం కాబట్టి గిరిజన ప్రాంతాల్లోని ప్రజలు డీహైడ్రేషన్ కు గురి అయ్యే అవకాశం ఉంటుందని, వారి కి అనునిత్యం ఓ ఆర్ ఎస్ పాకెట్లను అందజేయాలని సూచించారు. తన వాహనంలో సుమారు రెండు డబ్బాలకు పైగా టిఆర్ఎస్ పాకెట్లను తీసుకుని వచ్చి చెంచుగూడెంలో గిరిజనులకు అందజేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది తమ పర్ఫార్మెన్స్ ను పెంచుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి భోజనాల ఏర్పాటు పై వాకబు చేశారు. సూపర్వైజర్ లు అనునిత్యం ప్రజాక్షేత్రంలో పర్యటించి ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రక్తహీనత కలిగిన వారందరినీ గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని వైద్య సిబ్బందిని డిఎంహెచ్వో వెంకటరమణ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసిడి, ఆర్ బి ఎస్ కె జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ కాంతారావు నాయక్ తో పాటు, వైద్యాధికారులు దినేష్ కుమార్, హేమంతా సమీరా, ఎం పి హెచ్ ఓ వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్ మోహన్ నాయక్ తో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఊటకొండలో వైభవంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠ







### ముఖ్య అతిథిగా హాజరైన డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ప్యాపిలి మండలంలోని ఊటకొండ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామస్తులు, వాల్మీకి సంఘం నాయకులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, వాల్మీకి మహర్షి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆధ్యాత్మికతకు మార్గదర్శి వాల్మీకి ఎమ్మెల్యే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి కేవలం ఒక కులానికో, వర్గానికో పరిమితం కాదని, ఆయన ప్రపంచానికి ఆధ్యాత్మికతను, సమానత్వాన్ని, మానవ విలువలను పరిచయం చేసిన మహనీయుడు అని కొనియాడారు. రామాయణం వంటి గొప్ప కావ్యాన్ని అందించిన వాల్మీకి మార్గదర్శకత్వంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం మాదిరిగానే ఊటకొండ అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, ఎంపిడివో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, ఉపాధి హామీ ఎపిఓ శ్రీవిద్య, హౌసింగ్ ఏఈ వెంకటేష్, ప్రతాప్,రామదాసు,దామోదర్,మద్దిలేటి,స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతన్నల ఇళ్లలో ఉచిత కాంతులు విద్యుత్ పథకం అమలు.. డోన్ ఎమ్మెల్యే కోట్ల





**పల్లె వెలుగు -ప్యాపిలి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత కార్మికుల చిరకాల స్వప్నం నెరవేరిందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు.నేతన్నల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక 'ఉచిత విద్యుత్' పథకం బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా అమలులోకి వచ్చిందని మండలంలోని హుస్సేనపురం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డోన్ ఎమ్మెల్యే ఈ పథకాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు భరోసా కల్పించారు. ఆర్థిక భరోసా మగ్గాల నిర్వహణలో విద్యుత్ బిల్లులు భారంగా మారి కునారిల్లుతున్న చేనేత రంగానికి ఈ పథకం ఒక వరమని ఎమ్మెల్యే కోట్ల అభివర్ణించారు. ప్రతి నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తారు. దీనివల్ల ఒక్కో చేనేత కుటుంబానికి ఏడాదికి సుమారు 8,640 వరకు ఆర్థికంగా ఆదా అవుతుందని మరమగ్గాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వర్తిస్తుందని దీని ద్వారా మరమగ్గాల కేంద్రాలకు ఏడాదికి 21,600 వరకు ఖర్చుతగ్గుతుందన్నారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 93,000 చేనేత కుటుంబాలకు, అలాగే 11,488 మరమగ్గాల కేంద్రాలకు ఈ నిర్ణయం వల్ల ప్రత్యక్ష లబ్ధి చేకూరనుందని ఇందుకోసం ప్రభుత్వం వార్షికంగా 150 కోట్ల బడ్జెట్ను కేటాయించిందని నేతన్నల కష్టంలో తోడుగా హుస్సేనపురం గ్రామస్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే మన సంస్కృతికి ప్రతిబింబం నేతన్నలు శ్రమించే ప్రతి నూలుపోగులో ఒక కుటుంబం భవిష్యత్తు దాగి ఉంది. వారి కష్టాన్ని గుర్తించి, విద్యుత్ భారాన్ని పూర్తిగా తొలగించడం ద్వారా వారి నికర ఆదాయం పెరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఈ నిర్ణయం నేతన్నల ఇళ్లల్లో కొత్త వెలుగులు నింపుతుందని,భవిష్యత్ ప్రణాళికలు గ్రామ పర్యటనలో భాగంగా ప్రభుత్వం అమలు చేస్తున్న మరిన్ని సబ్సిడీలు, సంక్షేమ పథకాల గురించి ఎమ్మెల్యే వివరించారు. చేనేత రంగం పూర్వవైభవం సాధించేలా భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలు తీసుకువస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ, టి శ్రీని వాసులు, టిడిపి మండల అధ్యక్షుడు సుదర్శన్, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# కర్నూలులో భారీ దొంగతనం కేసు ఛేదనం: ఇద్దరు నిందితుల అరెస్ట్

**రూ. 12 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు రికవరీ**

**నిందితులు మైనర్లే.. గతంలోనూ పలు దొంగతనాల్లో భాగస్వామ్యం: డిఎస్పీ బాబు ప్రసాద్**




**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

నగరంలోని అమీన్ అబ్బాస్ నగర్లో జరిగిన భారీ చోరీ కేసును కర్నూలు పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు మైనర్ నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి దొంగిలించబడిన 20 తులాల బంగారు ఆభరణాలు, 10 తులాల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు కర్నూలు డిఎస్పీ శ్రీ బాబు ప్రసాద్ వెల్లడించారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.ఘటన నేపథ్యం:అమీన్ అబ్బాస్ నగర్కు చెందిన రిటైర్డ్ పేపర్ మిల్ ఉద్యోగి వెంకట సుబ్బయ్య గత మార్చి 27న ఒక పని నిమిత్తం కడపకు వెళ్లారు. దీనిని ఆసరాగా చేసుకున్న దుండగులు మార్చి 29 అర్ధరాత్రి సమయంలో ఇంటి తాళాలు పగులగొట్టి లోపలికి ప్రవేశించారు. బీరువాలోని సుమారు 20 తులాల బంగారం, 10 తులాల వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.ఁపోలీసుల మెరుపు దర్యాప్తు:కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు డిఎస్పీ బాబు ప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. నాలుగో పట్టణ సిఐ విక్రమసింహ, త్రీ టౌన్ సిఐ శేషయ్య, ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి మరియు క్రైమ్ పార్టీ సిబ్బంది జజ ుఎ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక ఆధారాల సాయంతో బాలాజీ నగర్కు చెందిన ఇద్దరు మైనర్లను నిందితులుగా గుర్తించారు.అరెస్ట్ మరియు రికవరీ:బుధవారం ఉదయం మునగాలపాడు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి చోరీకి గురైన మొత్తం సొత్తును రికవరీ చేశారు. నిందితులను జువైనల్ జస్టిస్ బోర్డు ముందు హాజరుపరిచినట్లు డిఎస్పీ తెలిపారు. కాగా, వీరు గతంలో గణేష్ నగర్లోని ఆర్టీసీ డిఎం ఇంట్లో జరిగిన చోరీలో కూడా పాల్గొన్నట్లు దర్యాప్తులో తేలింది. ప్రజలకు సూచన: అజాగ్రత్తే దొంగలకు ఆదాయం! "వేసవి కాలం దృష్ట్యా ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి బయట పడుకోవడం, ఊర్లకు వెళ్లడం చేస్తుంటారు. తాళం వేసిన ఇళ్లే దొంగల లక్ష్యం. మన అజాగ్రత్త దొంగలకు ఆదాయ వనరుగా మారుతోంది. ప్రయాణాలకు వెళ్లేటప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలి లేదా జాగ్రత్తలు తీసుకోవాలి." శ్రీ జె. బాబు ప్రసాద్, కర్నూలు డిఎస్పీ. కేసును సమర్థవంతంగా ఛేదించిన పోలీస్ బృందాన్ని ఎస్పీ విక్రాంత్ పాటిల్ అభినందించారు.

# పేద ప్రజలకు ఆసరాగా



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 1:?**

పేద ప్రజలకు ఆసరాగా నందమూరి తారకరామారావు భరోసా పెన్షన్ ప్రభుత్వ మంజూరు చేస్తూ ఉందని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి అన్నారు. బండి ఆత్మకూరు మండలం పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో మహిళలకు బుధవారం మధుసూదన్ రెడ్డి పెన్షన్లను పంపిణీ చేశారు. అవసాన దశలో ఉన్న వారికి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి నెలలో ఉదయం ఆరు గంటలకే సచివాలయ సిబ్బంది అధికార యంత్రాంగం అర్హులైన వారికి పెన్షన్లను అంద చేస్తూ ఉన్నారని అన్నారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ క్లస్టర్లు, బూత్ కన్వీనర్లు, పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాలు పంచుకుంటూ ఉన్నారని అన్నారు. ఏ కోడూరు గ్రామంలో ఎస్సీ కాలనీలో మన్నే సాల్మన్ అనే వ్యక్తి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పొందుతూ అనారోగ్య కారణాలతో నాలుగు నెలల క్రితం మరణించడం జరిగిందని అన్నారు. ఇందుకు సంబంధించి అతని భార్యకు పెన్షన్ రాలేదని తెలిపారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి సాల్మన్ భార్య జయమ్మకు స్పవుజ్ కింద పెన్షన్ మంజూరు చేయించి ఆమె అందజేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా జయమ్మ కుటుంబ సభ్యులు మధుసూదన రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ స్వరాజ్య సాధనలో గ్రామసభలే కీలకం

**కరీంనగర్/ హైదరాబాద్.ఏప్రిల్ 01 :**

తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ 2వతేది నుండి ప్రజాపాలన ప్రగతి ప్రణాళికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా12760 గ్రామ పంచాయి తీల్లో గ్రామసభలు నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి (దనసరి అనసూయ) సీతక్క గ్రామ సభలకు విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహించి గ్రామసభకు గ్రామస్థులు అందరు హాజరయ్యేలా చూడాలని అధికారులకు సూచించడం గమనార్హం.గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు రైతులు యువత సర్పంచులు స్వయం సహాయక సంఘాల సభ్యులు సంక్షేమ పథకాల లబ్ధిదారులు గ్రామ సభలో పాల్గొనేట్లు విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలన్న మంత్రి సీతక్క సూచన ప్రాధాన్యత సంతరించుకుంది.కేంద్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం రాష్ట్రంలోని పంచాయతీలకు రూ“ 619 కోట్లు నిధులను విడుదల చేసింది. మరో వెయ్యి కోట్ల రూపాయలు నిదులు విడుదల కావలసి ఉందని పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు తెలిపారు.గ్రామసభలో గ్రామ పంచాయతీ నిధులు ఆదాయాల మీద సమగ్ర చర్చచేసి గ్రామ సమస్యలను గ్రామ సభల్లో సమగ్రంగా చర్చిస్తారు.పల్లెల్లో గ్రామపంచాయతీలలో స్థానిక స్వపరిపాలన ప్రారంభ మైంది.గ్రామస్థాయిలోప్రజాస్వామ్యపాలనుకు పారదర్శనికత జవాబుదారీతనానికి గ్రామసభలు ఆయువుపట్టు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల కార్యక్రమాల అమలు ద్వారా సమగ్ర గ్రామాణాభి వృద్ధిలో గ్రామసభ కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ గ్రామసభలు చాలా చోట్ల నామమాత్రమైనాయి. గ్రామసభ నిర్వహణలో అనేకసమస్యలు సవాళ్లు ఎదురౌతున్నాయి.గ్రామసభలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పైప్రభుత్వం దృష్టిపెట్టాలి. ప్రజల్లో అవగాహన లోపం.ప్రజలకు /ఓటర్లకు గ్రామసభ పై అవగాహనలేదు.చాలాగ్రామాల్లో నిరక్షరాస్యత ఉంది. ప్రశ్నించే తత్వంలేదు .గ్రామస్తులకుగ్రామసభఅధికారాలు విధులు బాధ్యతలు పనిచేసే విధానంప్రాముఖ్యత గురించితెలియదు .గ్రామసభఅంటేప్రభుత్వం నిర్వహించే కార్యక్రమం ఒకతంతు అని తెలుసు.గ్రామసభ అంటే ప్రభుత్వ కార్యక్రమం అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకొని ఉంది. తమ తలరాతలు మార్చుకోవడానికి తమ బతుకుల్లో వెలుగులు తేవడానికి తమప్రణాళికలు తామే రూపొందించుకునే వేదిక అనే విషయం చాలామంది గ్రామీణులకు తెలియకపోవడం విచారకరం. గ్రామసభ సమావేశాలు ప్రభుత్వ సమావేశాలుగా భావిస్తున్నారే తప్ప గ్రామ అభివృద్ధి కొరకు జరిగే సమావేశంగా భావించడంలేదు. అందువల్ల చాలామంది గ్రామాలలో ప్రజలు/ఓటర్లు గ్రామ సభలో పాల్గొనడానికి ఆసక్తి చూపడం లేదు. రాజకీయ జోక్యంబి ఆధిపత్యం. గ్రామ సభలో రాజకీయ జోక్యం ఎక్కువైంది. అధికారంలో ఉన్న వర్గంయొక్క ఆధిపత్యం గ్రామసభలో రాజ్యమేలటం గమనార్హం. ప్రభుత్వ లబ్దిదారుల ఎంపికలో అధికారవర్గానికి పెద్దపీట వేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.గ్రామంలో వర్గాల ఆధిపత్య పోరుకు గ్రామసభను వేదికగా ఎంచుకుంటున్నారని పరిశోధనలు తెలుపు తున్నాయి.అధికారపక్షం తమ కార్యకర్తలకు తమ కులం వారికి ప్రాధాన్యత ఇచ్చే సభగా గ్రామసభ మారిపోయింది. గ్రామసభ పై బలమైన సామాజిక వర్గం అధికారం చెల్లించడం తమ నియంత్రణలోఉంచుకోవడం సామాన్యులు తమ సమస్యలను వినిపించే స్థితిలో లేరు.ఒకవేళ హాజరై సమస్యలను సభదృష్టికి తీసుకు వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారులు ఆసమస్యలపై చర్చించడం లేదు . సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించిన దాఖలాలులేవు.సామాన్యుల యొక్కసూచనలు విజ్ఞప్తులు బుట్ట దాకలౌతున్నాయి. అందువల్ల సామాన్యులు గ్రామ సభ అంటే గ్రామంలోఉన్న ఆధిపత్య కులాలు అధికార వర్గం యొక్క పోరాట వేదికగా భావిస్తున్నారు. ప్రజావాణిని వినిపించే ప్రజా సంక్షేమం గురించి చర్చించే సభగా పరిగణించడం లేదు. కోరం బికనీస సంఖ్య లేకపోవడం.గ్రామసభ నిర్వహించడానికి కావలసిన కోరం కనీస సంఖ్యలో(ఓటర్లు) ప్రజలు హాజరు కావడం లేదని వాయిదా వేయడం జరుగుతుంది. గ్రామసభను నామమాత్రంగా నిర్వహించి సంతకాలు తీసుకొని ముగిస్తున్నారు.గ్రామసభకు హాజరుగాని వార్డుసభ్యుల ఇంటికివెళ్లి సంతకాలు తీసుకుంటున్నారు.ఈవిధానం మారాలి. గ్రామసభ బి పల్లె ప్రజాస్వామ్యానికి వేదిక.సమిష్టి నిర్ణయాలకు గ్రామసభ వేదికగా మారాలి .పల్లెల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటాలి. మహిళలకు బలహీన వర్గాలకు భాగస్వామ్యం లేకపోవడం.గ్రామసభలకు గ్రామంలోని మహిళలు ఎస్సీలు ఎస్టీలుహాజరుకావడంలేదు.కొన్నిగ్రామాలలో నేటికీ అమలౌతున్న అంటరానితనం.సామాజికకట్టుబాట్లు భయం వల్ల ప్రజలు తమ సమస్యలను స్వేచ్ఛగా వివరించ లేకపోతున్నారు. వారి అభిప్రాయాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంలేదు.కాబట్టిమహిళాభ్యుదయం ఎస్సీ ఎస్టీ సంక్షేమం అభివృధి సంక్షేమ పథకాలు అమలు అటుకెక్కడం వల్ల మహిళా సాధికారిత యువజన సాధికారిక ఎస్సీ ఎస్టీ సంక్షేమం సంక్షోభంలో పడింది. అధికారుల సమన్వయ లోపం.ప్రభుత్వానికి సంబంధించిన వివిధ విభాగాల అధికారులు గ్రామ సభకు హాజరుకావడం లేదు ఆఫీస్ గుమస్తాలను తమ ప్రతినిధులుగా పంపిగ్రామసభలోవచ్చినదరఖాస్తులను స్వీకరిస్తున్నారు.అధికారుల్లో సమన్వయ లేదు. గ్రామసభజరుగు నప్పుడు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి.వ్యవసాయంవిద్యుత్తువిద్య మరియు పారిశుధ్యం ఆరోగ్యం విద్య కు సంబంధించిన అధికారులు హాజరు కావడం లేదు.ప్రజలు/ ఓటర్లు అడిగే ప్రశ్నలకు సమాధానం ఇచ్చేవారు గ్రామసభలో లేకపోవడం వల్ల చాలామంది ఓటర్లు /ప్రజలు గ్రామసభకు హాజరు కావడంపై ఆసక్తి చూపడం లేదు. నిధుల కొరత బినిర్ణయాల అమలులో జాప్యం .గ్రామసభలో తీసుకున్న నిర్ణయాలను అమలు చేయడానికి గ్రామపంచాయతీల దగ్గర తగిన నిధులులేవు. నిధుల కొరత రాజ్యమేలుతుంది. ఫైనాన్స్ కార్పొరేషన్ (ఆర్థిక సంఘం)ద్వారా సకాలంలో నిధులు మంజూరు కాకపోవడం.చాలాగ్రామ పంచాయతీలకు ఆర్థిక వనరులు కొరతగా ఉన్నాయి.స్థానిక సంస్థల అధికారాలు బదిలీ కాలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 (బి) 73వరాజ్యాంగ సవరణ చట్టం 1992 ప్రకారం పంచాయతీరాజ్ చట్టానికి నిర్దిష్ట నిబంధనలు ఆయా రాష్ట్రప్రభుత్వాలురూపొందించుకునే అధికారం ఇచ్చింది .గ్రామ సభకు రాజ్యాంగ హోదా ఇవ్వడంజరిగింది.73 74 వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల సాధికారిత కొరకు రూపొందించిన అంశాలు నేటికి స్థానిక సంస్థలకు పూర్తిగా బదిలీ కాలేదు. స్థానిక సంస్థల చట్టంలో పేర్కొన్న అంశాలు నేటికీ కాగితాలికే పరిమిత మైనాయి.గ్రామపంచాయతీలకుఏఅంశాలపైనిర్ణయంతీసుకోవాలనేవిషయంలోగ్రామ పంచాయతీ అధికారులకు సిబ్బందికిస్పష్టత లేకపోవడం గొప్ప లోపం. సభలో చేసినతీర్మానాలుకాగితాలకేపరిమితమౌతున్నాయి.ప్రజలకుగ్రామసభలపైనమ్మకంసడలిపోతుంది .ప్రచారం లేకపోవడం గ్రామసభ ఎప్పుడు నిర్వహిస్తారు ?ఎక్కడ నిర్వహిస్తారు? ఏ సమయంలో నిర్వహిస్తారుఅనేటువంటివిషయంలోస్పష్టతలేదు.ప్రచారంసమాచారం ప్రజలకు ముందే చేరకపోవడం వల్ల చాలామంది ఓటర్లు /ప్రజలు గ్రామ సభలకు హాజరు కావడం లేదని పరిశోధనలో తేలింది. గ్రామ సభ ఉందని చాటింపు వేయడం .నోటీస్ బోర్డు వరకేపరిమితం కావడం వల్ల అందరికి సమాచారం అందడం లేదు .గ్రామ సభ నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు పరిష్కారాలు.గ్రామసభసమర్థవంతంగానిర్వహించ డంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించడానికి ప్రభుత్వం తగు సంస్కరణలు ప్రవేశపెట్టి అమలు చేయాలి. డిజిటల్ సాధనాల వినియోగంబి బివిస్తృత ప్రచారం స్వచ్ఛంద సంస్థలు సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేయాలి.గ్రామంలోఉన్నఅంగన్వాడీకేంద్రాల్లోకులసంఘాలకుస్వశక్తిమహిళాసంఘాలకుయువజనసంఘాలకుగ్రామసభనిర్వహణతేదీసమాచారాన్నితెలిపేనోటీస్ ద్వారా తెలుపాలి.డిజిటల్ సాధనాల వినియోగం పెరగాలి .క్షేత్రస్థాయిలోప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి గ్రామ సభల నిర్వహణలో డిజిటల్ సాధనాలవినియోగాన్నిపెంచాలి .సభసార్ వంటి ఎ, ఐ ఆధారిత సాధనాలు పంచాయితీ నిర్ణయ్ ఆప్ ను ప్రవేశపెట్టారు. వీటి ద్వారా గ్రామసభ చర్చలు రికార్డు చేయడం సులభం. మహిళ యువజన భాగస్వామ్యాన్ని పెంచడానికిస్వశక్తి పంచాయితీ నేత్రి అభయాన్ ప్రారంభించబడింది .యువతను గ్రామ పాలనలో భాగస్వాములు చేయడానికి మోడల్ యూత్ గ్రామసభను ప్రోత్సహిస్తున్నారు. సబ్కా యోజన సబ్కా వికాస్. సబ్కా యోజన సబ్కా వికాస్ నినాదంతో గ్రామ పంచాయతీ అభివృద్ధిప్రణాళికలరూపకల్పనలోప్రజలనుభాగస్వామ్యం చేయడానికి వీజ=ఎ=ణ సెంటర్ ఫర్ ఎక్సెన్స్ ద్వారాగ్రామసభలనిర్వహణసామర్థ్యాన్నిపెంచటానికిశిక్షణఅవగాహన కల్పిస్తున్నారుూజుూూ చట్ట పరిధిలో గల గ్రామ సభల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచటానికి ప్రత్యేక నిధులు కేటాయించి శిక్షణఇస్తున్నారు.గిరిజన ప్రాంతాల్లో స్థానిక పాలన పటుత్వానికి పలు చర్యలు తీసుకుంటున్నారు.గ్రామసభ బితీర్మానాలు సమీక్ష.గ్రామసభలో తీసుకున్నతీర్మానాలపై ఎప్పటికప్పుడేసమీక్షనిర్వహించాలి. ఆమోదించిన జమఖర్చులు పద్ధలు ఆడిట్ నివేదికలు ప్రభుత్వ పథకాల లబ్ధిదారుల పేర్లు ఎంపిక వివరాలు నివేదిక రూపంలో గ్రామసభకుఅందుబాటులోఉంచాలి .ప్రస్తుతంచేపట్టేప్రాజెక్టులుభవిష్యత్తులో చేపట్టబోయే ప్రాజెక్టుల గురించిసమగ్రమైనరిపోర్టులేదానివేదికలనుగ్రామపంచాయతీలోఅందుబాటులో ఉంచాలి. గ్రామసభ ఎజెండా నివేదిక కాపీలు సర్క్యులేట్ చెయ్యాలి. ప్రతి వార్డ్ మెంబర్ కిఒక కాపీని సర్క్యులేట్ చేయాలి. గ్రామసభకు హాజరైనటువంటి ఓటర్లకు గత గ్రామసభలోతీసుకున్ననిర్ణయాలుఅమలుమీదసమగ్రసమీక్షనిర్వహించాలి.కార్యక్రవాలనిర్వహణలోఎదురవుతున్నసమస్యలపై సమగ్రంగా చర్చించాలి. గ్రామంలో ఉన్న ప్రతి ఓటరు గ్రామ పంచాయతీఎన్నికల్లో ఓటువేసేటప్పుడుచూయించినఉత్సాహంకంటేరెట్టింపైనఉత్సాహంతోగ్రామసభసవావేశాల్లోపాల్గొనాలితన గొంతును గట్టిగావినిపించాలి. గ్రామసభలోసామాన్యులఅభిప్రాయాలకు విలువ ఇవ్వాలి. ప్రత్యేక బాక్సులు ఏర్పాటు చేయాలి.ఓటర్లుగ్రామసభజరగనిసమయంలో తమ సమస్యలనుతెలుపడానికి నిర్మాణాత్మక సలహాలు ఇవ్వడానికి గ్రామపంచాయతీలో కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చేయాలి. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేయాలి.ప్రతిగ్రామపంచాయతీకార్యాలయంలోమెరుగైనగ్రామపాలనకుఅవసరమైనసూచనలుఇవ్వడానికిగ్రామపంచాయతీలో ప్రతి వారం నిర్దేశించిన రోజు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మెరుగైన పాలనలో పల్లె పౌరుల భాగస్వామ్యాన్ని పెంచాలి.రోజువారీగాబాక్సులను తెరిచి వచ్చిన సూచనలను రికార్డు చేసిగ్రామసభలోవాటిపరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలి.గ్రామ సభ తీర్మానాలు శాసనం లాంటివి.



గ్రామసభఅంటేఓటర్లసభగ్రామసభతీర్మానాలుశాసనంలాంటివి . గ్రామ సభప్రజాస్వామ్య వేదిక సర్పంచ్ నుండి సామాన్యునివరకు అందరూ కలిసిసమష్టినిర్ణయాలు తీసుకుంటారు.నిధులు వినియోగం నియంత్రణ గ్రామసభ.నిధుల వినియోగం నియంత్రణ నివారణలో గ్రామ సభ కీలక పాత్ర పోషిస్తుంది. అవినీతి అంతం చేయడానికి అభివృధి పథకాల్లో జరుగుతున్న అవకతవకలు అరికట్టడంలో గ్రామసభ కీలకపాత్ర పోషిస్తుంది.గ్రామసభ ప్రజల వద్దకు పాలన.ప్రజల వద్దకుపాలనఅందించడంలో గ్రామసభ వారధి.గ్రామ స్వరాజ్యం సాధనలోప్రభుత్వ యంత్రాంగం క్రియాశీలక పాత్ర పోషిస్తుంది. జిల్లాకలెక్టర్ జాయింట్ కలెక్టర్ వివిధ విభాగాల జిల్లాస్థాయి అధికారులుగ్రామసభలసమావేశాలకు హాజరుకావాలి. గ్రామ ప్రజలు ఎదుర్కునేసమస్యలపరిష్కారానికికృషిచెయ్యాలి.గ్రామంలో వ్యవసాయం విద్య పారిశుద్ధ్యం డ్రైనేజీనిర్వహణ నర్సరీ పెంపకం వ్యవసాయ మార్కెట్ కాలువల నిర్వహణ భూమివివాదాలు గట్టు సమస్యలు పంట పొలాల దగ్గరకు తోవ భూసార పరీక్ష భూ సర్వే విత్తనాలు ఎరువులు పశువుల పెంపకం తాగునీరు కోతులు బెడద మొదలగు రైతుల ఇబ్బందులను గ్రామసభలోచర్చించిపరిష్కరించాలి.గ్రామ సభ బిప్రజా ప్రతినిధులు.గ్రామసభసమావేశాలకుప్రజాప్రతినిధులు ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరు కావాలి .ఓటర్లు /ప్రజలు తమ సమస్యలను చెప్పుకునే అవకాశం ఉంటుంది. తమ సమస్యలను చెప్పుకోవడానికి పార్లమెంటుకు అసెంబ్లీకి ప్రజలు వెళ్లలేరు. ప్రజలందరూ పాల్గొనే గ్రామసభలకు ఎంపీలుఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు హాజరై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి.ఎంపీ ఎమ్మెల్యే కు తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి తగిన ప్రాతినిధ్యం జరపడానికి గ్రామసభలు తోడ్పడతాయి.ఎంపీ ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు ప్రభుత్వాధికారులు గ్రామ సభలకు హాజరైతే తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే విశ్వాసం ప్రజలకు/ ఓటర్లకు కలుగుతుంది. గ్రామ సభలు విజయవంతం అవుతాయి. గ్రామ స్వరాజ్యం సాకారం అవుతుంది.గ్రామసభబి బడ్జెట్ ఆడిట్ నివేదిక.గ్రామ సభగ్రామ బడ్జెట్ ఆడిట్ నివేదికను ఆమోదించాలి. తెలంగాణ గ్రామ పంచాయతీ చట్టం 2018 ప్రకారం సంవత్సరానికి నాలుగు గ్రామ సభలుజరగాలి.ప్రతి ఏటా కనీసం4సార్లు గ్రామసభ సమావేశాలునిర్వహించాలి.గ్రామసభతీర్మానాలనుఅమలుచేయకపోతేసర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు సిఫారసు చేసే అధికారం గ్రామ సభకుఉంటుంది.గ్రామసభ స్వరాజ్య సాధన.బాపూజీ భావించిన గ్రామ స్వరాజ్యం సాకారం కావాలంటె గ్రామ సభలో ఎంపీలు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొని సమన్వయంతో గ్రామ సమగ్ర అభివృద్ధి కొరకు ప్రణాళికల రూపకల్పన చేయాలి. గ్రామ అభివృద్ధి వ్యవహాలతో కార్యాచరణచేపడితే గ్రామ సమస్యల పరిష్కారమై గ్రామ స్వరాజ్య లక్ష్యం నెరవేరుతుంది. గ్రామ సభబి స్థానిక సంస్థల సాధికారిత. ప్రభుత్వం స్థానిక సంస్థలసాధికారిత కు ఆర్థిక పరిపుష్టికిచట్టబద్ధమైన సంస్కరణలు తీసుకొని మెరుగైన స్థానికపాలనకుతగుకార్యాచరణతో ముందుకు వచ్చి గ్రామాభివృద్దే దేశాభివృద్ధి దిశగా సమగ్రమైన చర్యలు చేపడుతుందని ఆశిద్దాం. నేదునూరి కనకయ్య అద్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం మాజీ కరెస్పాండెంట్ జస్టిస్ కుమారయ్య లా కాలేజీ కరీంనగర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ జస్టిస్ కుమారయ్య 1969 1971).

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కలెక్టర్ తనిఖీలు

**పాణ్యం ఏప్రిల్ 1 పల్లె వెలుగు :**

మండల కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిజిస్ట్రేషన్ కార్యాలయంలో తీసుకున్న సేవల విధానం,డాక్యుమెంట్ల నమోదు,స్టాంపు డ్యూటీ లెక్కింపు,ఫీజుల వసూళ్లు రిజిస్టర్లు రికార్డులను సమగ్రంగా పరిశీలించారు.ప్రజల సంతృప్తి స్థాయి ఎలా వుందో సంబంధిత అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నరు.పారదర్శకంగా పనులు జరగాలని, అందరినీ సమానంగా చూడాలని,దళారుల ప్రమేయం లేకుండా రిజిస్ట్రేషన్ పనులు జరగాలని సబ్ రిజిస్ట్రార్ నరేంద్ర రాజుకి సూచించారు.సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని డాక్యుమెంట్ రైటర్లు జిల్లా కలెక్టర్ ని చూసి తమ దుకాణాలను వదిలి వెళ్లిపోవడం జరిగింది.ఎందుకు దుకాణాలను మూసి వేస్తున్నారని



ప్రశ్నించారు.దీనిని చూసిన జిల్లా కలెక్టర్ సంబంధిత దుకాణాలను సీజ్ చేయించాలని ఆదేశించరు.ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సంతజూటూరులో మినీ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్1:**

బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న సంత జూటూరు గ్రామంలో 25 కెవి మినీ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. గ్రామంలోని శిల్పా నగర్ కి ఎదురుగా ఉన్న ప్లాట్ల సమీపంలో కొత్తగా ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేసి బుధవారం ప్రారంభించారు. విద్యుత్ సరఫరాలో లోడు ఎక్కువ కావడంతో ఈ ప్రాంతంలో తరుచూ అంతరాయం ఏర్పడుతూ ఉంది. ఈ విషయాన్ని సర్పంచ్ ఎలగాల రామచంద్రుడు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామంలో ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకుగాను, తాగునీటి సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే సహాయ సహకారాలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటులో ఎమ్మెల్యే సహకారం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



తెలుగుదేశం పార్టీ నాయకుడు పలచాని మహేశ్వర్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుస్సేనపురం పాఠశాలలో ఎమ్మెల్యే కోట్ల ఆకస్మిక తనిఖీ





**మధ్యాహ్న భోజనంపై అసహనం.. నాణ్యత లేకుంటే ఏజెన్సీ రద్దు చేస్తానని హెచ్చరిక**

**పల్లె వెలుగు -ప్యాపిలి**

మండల పరిధిలోని హుస్సేనపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలోని వసతులు, విద్యాబోధనతో పాటు ముఖ్యంగా విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. భోజనం నాణ్యతపై ఆగ్రహం తనిఖీలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అన్నం సరిగా ఉడకకపోవడం, నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. భోజన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "విద్యార్థులకు పెట్టే ఆహారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు. ఇదే తీరు పునరావృతమైతే వెంటనే ఏజెన్సీని రద్దు చేస్తాం" అని గట్టిగా హెచ్చరించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో భోజనం రుచిగా ఉంటుందా? తాగునీటి ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. విద్యార్థులు తమకు ఎదురవుతున్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు ప్రతిరోజూ పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని పాఠశాల ఆవరణలో పరిశుభ్రమైన తాగునీరు నిరంతరం అందుబాటులో ఉండాలి. భోజన పథకం అమలును అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వ ప్రాధాన్యతని, విద్యార్థుల ఆరోగ్యం విషయంలో ఎటువంటి రాజీ పడబోమని స్పష్టం చేశారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు తాము కట్టుబడి ఉన్నామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ వలసల రామకృష్ణ,టి శ్రీనివాసులు,టిడిపి మండల అధ్యక్షులు సుదర్శన్,చంద్ర శేఖర్ స్థానిక నాయకులు, విద్యాశాఖ అధికారులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# భానుడి భగభగలకు పోలీసులు బేజారు.. రక్షణ కిట్లతో ఎస్పీ అభయం







**ఎండలో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి హైవే పెట్రోలింగ్ పోలీసులకు ఆధునిక భద్రతా పరికరాల పంపిణీ హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి: కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

కర్నూలు జిల్లాలో ఎండలు మండిపోతున్న తరుణంలో, నిరంతరం రోడ్లపై విధులు నిర్వహించే ట్రాఫిక్ పోలీసుల ఆరోగ్య పరిరక్షణకు జిల్లా పోలీస్ యంత్రాంగం నడుం బిగించింది. బుధవారం స్థానిక కొండారెడ్డి బురుజు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ పాల్గొని, ట్రాఫిక్ సిబ్బందికి వేసవి రక్షణ కిట్లను, హైవే పెట్రోలింగ్ పోలీసులకు ఆధునిక రోడ్డు భద్రతా పరికరాలను పంపిణీ చేశారు. పోలీసుల ఆరోగ్యం - మా ప్రాధాన్యత: ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌ను దాటుతున్నాయని, ఇటువంటి కఠిన పరిస్థితుల్లో గంటల తరబడి ఎండలో పనిచేసే సిబ్బంది ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మెడికవర్ హాస్పిటల్ సహకారంతో (కింద) సిబ్బందికి: చలువ అద్దాలు , వాటర్ బాటిల్స్, కూల్ వాటర్ క్యాన్స్ ప్రత్యేక టోపీలు మరియు గ్లూకోజ్-డి ప్యాకెట్లను అందజేశారు. హైవేలపై భద్రతకు 'రేడియం' మెరుగులు: జాతీయ రహదారులపై రాత్రి వేళల్లో ప్రమాదాలు జరిగినప్పుడు సత్వరమే స్పందించేందుకు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మరియు కెనరా బ్యాంక్ సహకారంతో హైవే పెట్రోలింగ్ మొబైల్ పోలీసులకు అత్యాధునిక కిట్లను పంపిణీ చేశారు. ఇందులో రెఫ్లెక్టివ్ జాకెట్లు, ఇండికేటింగ్ కోన్స్, డ్రాగన్ లైట్లు, లైటింగ్ బాటన్స్, కంబళ్లు మరియు సుత్తెలు వంటి అత్యవసర పరికరాలు ఉన్నాయి. "ప్రజలు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. ఒక చిన్న హెల్మెట్ ప్రమాద సమయంలో మీ ప్రాణాలను కాపాడుతుందని గుర్తుంచుకోండి." విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, కర్నూలు జిల్లా ఎస్పీ. పాల్గొన్న అధికారులు: ఈ కార్యక్రమంలో కర్నూలు డీఎస్పీ బాబు ప్రసాద్, ఎస్బీ సీఐ మధుసూదన్ రావు, ట్రాఫిక్ సీఐ మన్సురుద్దీన్, టూ టౌన్ సీఐ నాగరాజరావు, ట్రాఫిక్ ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది మరియు ప్రతినిధులు పాల్గొన్నారు.

# జీ రామ్ జీ'ని రద్దు చేయాల్సిందే.. ఉపాధి హామీని రక్షించుకుందాం

**ఏప్రిల్ 10 నుంచి అనంతపురం - బండ్లపల్లి పాదయాత్రను జయప్రదం చేయండి.**

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'వీబీ జీ రామ్ జీ' విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, గ్రామీణ పేదల బతుకుదెరువుకు ఆధారమైన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. బాబా ఫకృద్దీన్ డిమాండ్ చేశారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు కె. రాధాకృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టం కొనసాగింపు లక్ష్యంగా ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ నాయకత్వంలో, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్. కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ నేతృత్వంలో అనంతపురం నుంచి బండ్లపల్లి వరకు నిర్వహించనున్న పాదయాత్రను విజయవంతం చేయడానికి జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ, చట్టంలోని కీలక నిబంధనలను నిర్వీర్యం చేస్తోందని వారు విమర్శించారు. పాత చట్టం స్థానంలో 'జీ రామ్ జీ' వంటి పథకాలను తీసుకురావడం కేవలం బూటకమని, ఇది కూలీల హక్కులను హరించడమేనని మండిపడ్డారు. పనులు కల్పించకపోవడం, వేతనాల్లో కోత విధించడం వల్ల గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని, దీనివల్ల కార్పొరేట్ శక్తులకే మేలు జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజులలో పార్టీ శ్రేణులు, ప్రజాసంఘాలు గ్రామాల్లోని జాబ్ కార్డు దారుల దగ్గరకు వెళ్లి ప్రచారాన్ని ఉధృతం చేయాలని స్పష్టం చేశారు. పాదయాత్ర వివరాలను వెల్లడిస్తూ.. ఏప్రిల్ 10న అనంతపురం రూరల్ మండలం ఆకుతోటపల్లి వద్ద ఐదుకల్లు సదాశివన్ స్మారక స్తూపం (సమతాగ్రామ్) నుంచి




యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. మొదటిరోజు ఆకుతోటపల్లి, ఎస్‌కేడీ యూనివర్సిటీ మీదుగా సంజీవపురం వరకు, 11న కాటమయ్య కొండ నుంచి పప్పూరు వరకు యాత్ర కొనసాగుతుంది. చివరి రోజైన 12న పప్పూరు నుంచి ఉపాధి హామీ పథకం పురిటిగడ్డ అయిన బండ్లపల్లికి చేరుకుని, అక్కడ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి డి. రాజా, జాతీయ కార్యదర్శి అని రాజా పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ పోరాటం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చి ఉపాధి హామీని కాపాడుకోవడమే తమ లక్ష్యమని, ప్రజాస్వామ్యవాదులు, అన్ని వర్గాల ప్రజలు ఈ యాత్రకు సంఘీభావం తెలపాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి. లక్ష్మీదేవి, బీకేయంయు సభ్యులు సామేలు, మనోహర్, మాణిక్యమ్మ, రాణమ్మ, నాగరాజు, లక్ష్మయ్య, దస్తగిర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విభజన ప్రక్రియను వేగవంతం చేయండి రెండు రాష్ట్రాల చైర్మన్ల కీలక సమావేశం





**పల్లెవెలుగు -డోన్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం అపరిష్కృతంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల విభజన ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఇరు రాష్ట్రాల ప్రతినిధులు నిర్ణయించారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయం నందు ఒక కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి, తెలంగాణ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, మరియు తెలంగాణ సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష ×.ూా.ా పాల్గొన్నారు. గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఆస్తులు, అప్పులు మరియు ఇతర పరిపాలనాపరమైన విభజన ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఇరు రాష్ట్రాల చైర్మన్లు అధికారులను ఆదేశించారు. రెండు రాష్ట్రాల సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, వారి ప్రావిడెంట్ ఫండ్ కు సంబంధించిన అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. విభజన ప్రక్రియలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందులను అధిగమించడానికి సంబంధిత అధికారులకు వారు తగిన మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఏపీ సీడ్స్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి మాట్లాడుతూ, రైతాంగానికి మేలు చేసే ఈ సంస్థల విభజన ప్రక్రియ పూర్తయితే రెండు రాష్ట్రాల్లో కార్యకలాపాలు మరింత మెరుగ్గా సాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు రాష్ట్రాల సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 4న రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 1**

ఈస్టర్ పర్వ దినాన్ని పురస్కరించుకుని ఎమ్మిగనూరు పట్టణం లో అన్ని క్రైస్తవ సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 4వ తేది న పట్టణం లో భారీ ఎత్తున రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు పాస్టర్ యాకోబు... తెలిపారు. యం బి చర్చ్ దగ్గర నుండి ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ టీ షర్టులను ఆవిష్కరించారు. 4వ తేది న ఉదయం 6గంటలకు ఎంపీ చర్చి నుంచి సోమప్ప సర్కిల్ వరకు క్రైస్తవ సోదరులు అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# స్వచ్ఛ రథం ప్రారంభం వ్యర్థాల మార్పిడి ద్వారా గ్రామాలలో పరిశుభ్రతకు కొత్త దారి

**పోరుమామిళ్ల, ఏప్రిల్0 1 ( పల్లె వెలుగు )**

గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "స్వచ్ఛ రథం"ను పోరుమామిళ్లలో ఘనంగా ప్రారంభించారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏవో రమణయ్య వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, టెంకాయ కొట్టి ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్లలో ఉన్న వ్యర్థ ప్లాస్టిక్, ఇనుము, స్టీల్, గాజు సీసాలు వంటి పదార్థాలను స్వచ్ఛ రథానికి అందజేస్తే, వాటి విలువకు సమానమైన నిత్యవసర వస్తువులు అందజేయబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, వ్యర్థాల సక్రమ నిర్వహణకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో ఈ స్వచ్ఛ రథం తిరుగుతూ వ్యర్థాలను సేకరిస్తుందని, పంచాయతీ అభివృద్ధి అధికారులు మరియు పారిశుధ్య సిబ్బంది రథం నిర్వాహకులకు పూర్తి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ వలి, పంచాయతీ అభివృద్ధి అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను కలిసిన విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు వారి నివాసంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ కమ్మరి పార్వతమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని విశ్వబ్రాహ్మణుల స్థితిగతులు మరియు ఆ సామాజిక వర్గానికి సంబంధించి పరిష్కరించాల్సిన పలు ప్రధాన అంశాలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. విశ్వబ్రాహ్మణ జాతి అభివృద్ధికి, వారి సంక్షేమానికి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా చైర్మన్ కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. పాల్గొన్న ముఖ్యులు: ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ డాక్టర్ కె.యం. కిరణ్ కుమార్ (ఏసీపీ) గారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్లు: దశరథ ఆచారి రామకృష్ణ ఆచారి కర్రి శేషగిరిరావు కోడూరి శేష బ్రహ్మాచారి మోతడక వీరాచారి అప్పలస్వామి తునికిపాటి శివ ఫణీంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటికి మీ డాక్టర్

**ప్రోగ్రాం ను తనిఖీ చేసిన డిఎంహెచ్ ఓ వెంకటరమణ**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 1 :**




రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన మీ ఇంటికి మీ డాక్టర్ ప్రోగ్రామ్ ను నంద్యాల జిల్లా వైద్యాధికారి వెంకటరమణ తనిఖీ చేశారు. బుధవారం బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న నారపురెడ్డి కుంట చెంచుగూడెంకు మీ ఇంటికి మీ డాక్టర్ వాహనం చేరుకుంది. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ కొద్ది రోజుల క్రితమే మీ ఇంటి కి మీ డాక్టర్ కార్యక్రమాన్ని ఇటీవల నంద్యాలలో లాంచనంగా ప్రారంభించారు. ఏప్రిల్ నెల నుండి మొబైల్ వాహనం బండి ఆత్మకూరు మండలంలో సంచరిస్తుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో డిఎంహెచ్ఓ వెంకటరమణ నారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అనంతరం నారపురెడ్డి గుంటకు చేరుకొని మీ ఇంటికి మీ డాక్టర్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. డిఎంహెచ్వో వెంకటరమణ వెంట జిల్లా అధికారి కాంతారావు నాయక్ కూడా పాల్గొన్నారు. మెడికల్ మొబైల్ వాహనంలో ప్రజలకు సేవలు అందించేందుకు సరిపడా మందులు ఉన్నాయా లేదా అన్న విషయాన్ని వారు పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయడం, శిశుమరణాలు, మాతృ మరణాలను తగ్గించడం అంటూ వ్యాధుల వ్యాప్తిని అరికట్టడం 100% టీకాలు వేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ మొబైల్ వాహనంలో ఒక డాక్టరు,నర్సు,ఫార్మసిస్టు, డ్రైవర్ ఉంటారు మొబైల్ మెడికల్ టీం ప్రతి గ్రామంలో నిరుపేదలు, షెడ్యూల్ కులాలు,బడుగు బలహీన వర్గాలు, మైనార్టీలు తక్కువ వైద్య సేవలు పొందుతున్న వారికి ఉద్దేశించబడినది. వీరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించలేక, ఆరోగ్య సంరక్షణ కొరకు డబ్బు ఖర్చు లేని వారితోపాటు గర్భిణీ స్త్రీలు, జీరో నుండి ఆరు సంవత్సరాల వయసు కలిగిన పిల్లలు, క్షయ, డెంగు,మలేరియా వంటి వ్యాధులలో బాధపడేవారు, జీవనశైలి వ్యాధులతో బాధపడేవారు,60 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఈ ప్రాజెక్టు ద్వారా సేవలు అందిస్తారని డిఎంహెచ్ఓ వెంకటరమణ పేర్కొన్నారు. మొబైల్ టీం గ్రామస్థాయిలో ఆశ వర్కర్లు,ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ లోని సి బ్బంది సమన్వయంతో సేవలందిస్తారు. ఈ బృందం ప్రతి గ్రామంలో కనీసం ఐదు మంది యువ రెడ్ క్రాస్ వాలంటీర్లను గుర్తించి, ఏపీ రెడ్ క్రాస్ నందు నమోదు చేస్తారు ఈ ఐదు మంది బృందం తదుపరి చర్యలు చేపట్టడానికి అత్యవసర పరిస్థితులలో మొబైల్ టీం ను సంప్రదించి ఆ గ్రామంలో వైద్య సేవలను అందజేస్తారు.

## గాజులదిన్నె ప్రాజెక్ట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**ఆదోని (పల్లె వెలుగు):**



గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్ట్ ను బుధవారం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రాజెక్ట్ వద్ద సాగు నీటి సరఫరా పరిస్థితులు, నీటి సామర్థ్యం పెంపు పనుల పురోగతి, జలాశయం నీటి నిల్వ స్థాయి, సాగు కాల్వల నిర్వహణ పనులు, మరమ్మత్తులు తదితర అంశాల గురించి అధికారులతో ఆరా తీశారు. గాజుల దిన్నె ప్రాజెక్ట్ కు సంబంధించి కోడుమూరు నియోజకవర్గంలో కెనాల్స్ లైనింగ్,ఇతర మరమ్మతులకు రూ.2.66 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి ఆమోదించారని కలెక్టర్ తెలిపారు. ఎక్కడెక్కడ ఈ పనులు చేపట్టాలి అనే అంశంపై కలెక్టర్ అధికారులతో చర్చించారు. ఇరిగేషన్ అధికారులు బాగా పని చేసి రైతులకు సహకరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో గోనెగండ్ల తహసీల్దార్ రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పాలనలో కీలక అధ్యాయం ముగింపు

**సర్పంచ్ మరియు వార్డు మెంబర్లకు సన్మాన కార్యక్రమం.**

**ఆదోని (పల్లె వెలుగు):**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎన్నికల 22-2- 21 ఎన్నికల్ల జరిగాయి. ఈ ఎన్నికలలో గ్రామ సర్పంచులు, వార్డ నెంబర్లు గెలుపొంది 2-4- 2021 నా ప్రమాణ స్వీకారం చేసి నేటి ఏప్రిల్ 2 తో గ్రామ సర్పంచులు, వార్డు నెంబర్లు పదవి కాలము ముగియనున్న శుభ సందర్భంగా ఆదోని మండలం పరిధిలో పెద్ద తుంబలం గ్రామ నందు గ్రామ సర్పంచు,గ్రామ వార్డ్ మెంబర్లకు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్తులు గ్రామ సర్పంచు,గ్రామ వార్డు నెంబర్లకు, శాలువాలు కప్పి పూలమాలతో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఉచ్చప్ప గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు తన పదవి కాలం నేటితో ముగినున్న శుభ సందర్భంగా 5 సంవత్సరాల కాలంలో గ్రామంలో పారిశుద్ధి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ అభివృద్ధికి సహకరించినందుకు. సర్పంచ్ పారిశుద్ధ్య కార్మికులకు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ ఉచ్చప్ప మాట్లాడుతూ. మాజీ ఎమ్మెల్యే వై సాయి ప్రసాద్ రెడ్డి ఆదేశాలతో గ్రామ సచివాలయంలో ఐదు సంవత్సరాల ప్రయాణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు రహదారుల నిర్మాణము, తాగునీటి సదుపాయాలు మొదలుగా, పారిశుద్ధ్య కార్యక్రమాలు వీధి దీపాలు ఏర్పాటు వంటి అంశాలలో గ్రామ అభివృద్ధి వైపు నడిపించామని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో కూడా కీలక పాత్ర పోషించామని తెలిపారు. ప్రజలతో సాన్నిహిత్యాన్ని పెంచుకుంటూ, సమస్యలను పరిష్కరించడంలో ఎప్పటికప్పుడు



ముందుండే సర్పంచులు, వార్డు నెంబర్లు గ్రామ ప్రజల అభిమానం పొందారు. కొన్ని సందర్భాల్లో ఆర్థిక ఇబ్బందులు, పరిమిత వనరులు ఉన్నప్పటికీ అభివృద్ధి పనులు ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేశామన్నారు. పదవీ కాలం ముగినున్న శుభసందర్భంగా గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచు, గ్రామ వార్డు నెంబర్లు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఐదు సంవత్సరాల పరిపాలన కాలంలోవారి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ సన్మాన కార్యక్రమాలు నిర్వహించి సేవలను కొనియాడారు. ఇకముందు కూడా గ్రామ అభివృద్ధికి తమ అనుభవంతో సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వైస్ సర్పంచ్ కరేపాకు తిక్కయ్య, వార్డు నెంబర్లు మహమ్మద్, రామలింగమ్మ, అంజనమ్మ, గోవిందమ్మ, వరలక్ష్మి, ఆంజనేయులు, తొండ భాష, ఫరీదా భాను, బంగారయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం.. శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం







**మహానంది, పల్లె వెలుగు**

మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 4వ వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని బుధవారం కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రధాన అర్చకులు నరసింహ బృందం వేదమంత్రోచ్ఛారణల మధ్య శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల కల్యాణాన్ని భక్తజనం కన్నులారా వీక్షించారు. స్వామి అమ్మ వార్లను అత్యంత సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం. ఆకట్టుకున్న కోలాట ప్రదర్శనలు మహానంది మండలం గాజులపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం సాయంత్రం గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై అధిష్టించి మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. గ్రామోత్సవంలో భాగంగా



మహిళలు, బాలికల కోలాట నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నాయి. గ్రామ ప్రజలు ఈ కోలాట ప్రదర్శనను తిలకించారు.

## చేనేతలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు







**నేతన్నల జీవితాల్లో వెలుగులు**

**మరమగాల కేంద్రాలకు నెలకు 500 యూనిట్లో ఉచిత విద్యుత్. చేనేతరంగాన్ని పునరుజీవింప చేసే దిశగా కూటం ప్రభుత్వం. 'ఉచిత విద్యుత్' పథకం ప్రారంభం**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేసే దిశగా కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది.నేత కార్మికుల జీవనోత్సాహాన్ని పెంపొందించేందుకు,మగ్గాల నిర్వహణలో కీలకమైన విద్యుత్ ఖర్చును పూర్తిగా తొలగిస్తూ ఉచిత విద్యుత్ పథకాన్ని ఈరోజు నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోంది.పథకానికి సంబంధించిన వివరాలను ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్,మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో మరియు ముఖ్యఅతిథిగా కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ పాల్గొనడం జరిగింది. రాష్ట్రంలోని 93,000 చేనేత కుటుంబాలకు ప్రత్యక్ష లబ్ధి చేనేత మగ్గాలకు నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మర మగ్గాల కేంద్రాలకు నెలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ మొత్తం రాష్ట్రంలో 11,488 మరమగ్గాల కేంద్రాలు ఈ పథకం ద్వారా లాభపడనున్నాయి.చేనేత కుటుంబాలు నెలకు 720, ఏడాదికి 8,640 వరకు ఆదా మరమగ్గాల కేంద్రాలు నెలకు 1,800, ఏడాదికి 21,600 వరకు ఖర్చు తగ్గింపు పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం వార్షికంగా 150 కోట్ల బడ్జెట్ కేటాయింపు ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ మన ఆదోని నియోజవర్గం లో 187 మందికి చేనేతలకు జీవితాలు వెలుగులు నింపిన కూటమి ప్రభుత్వం చేనేత రంగం మా సంస్కృతికి అద్దం పట్టే రంగం. నేతన్నలు శ్రమించే ప్రతి నూలుపోగులో ఒక కుటుంబం భవిష్యత్తు ఉంది. వారి విద్యుత్ భారాన్ని ప్రభుత్వం పూర్తిగా తొలగించడం ద్వారా ఆదాయం పెరిగేలా, వృత్తి మరింత బలోపేతం కావేలా చర్యలు తీసుకుంటోంది. ఈ



పథకం నేతన్నల జీవితాల్లో కొత్త వెలుగులు నింపనుంది అని ఉమాపతి నాయుడు తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు సబ్సిడీలు, సంక్షేమ చర్యలను వారికి వివరిస్తూ, చేనేత రంగం అభివృద్ధి దిశగా ఇంకా అనేక కార్యక్రమాలు తీసుకురానున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ శారదా భాయ్, ఈరన్న, గుడిసె శ్రీరాములు, జిందే శంకర్, రాజ్ కుమార్, బాబులు, అంజి, కృష్ణారెడ్డి, గిడ్డయ్య, శ్రీరాములు, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల ముంగిటకే 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లు





**జిల్లాలో 2,35,692 మందికి రూ.104.18 కోట్ల పంపిణీ**


**కైరవాడి గ్రామంలో లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసిన కలెక్టర్ డా. ఏ. సిరి**

**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారుని ముంగిటకే వెళ్లి 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్లను అందజేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. ఏప్రిల్ మాసానికి గాను జిల్లా వ్యాప్తంగా 2,35,692 మంది లబ్ధిదారులకు రూ.104.18 కోట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. బుధవారం గోనెగండ్ల మండలం కైరవాడి గ్రామంలో కలెక్టర్ పర్యటించి, పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించారు. గ్రామంలోని అయ్యమ్మకు వృద్ధాప్య పెన్షన్, నాగలక్ష్మి, రంగమ్మలకు వితంతు పెన్షన్లతో పాటు బోయ చిన్న సోమన్న, శ్రీ నిత్య, రహేలమ్మలకు వైకల్య పెన్షన్లను కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.

ఆత్మీయ పలకరింపు: పెన్షన్ పంపిణీ సందర్భంగా కలెక్టర్ లబ్ధిదారులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వృద్ధులు, వికలాంగుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటూ, "ఇంట్లో వారు మిమ్మల్ని బాగా చూసుకుంటున్నారా? ఏవైనా సమస్యలు ఉన్నాయా?" అని ఆరా తీశారు. పెన్షన్ ప్రతి నెలా సక్రమంగా అందుతుందా లేదా అని లబ్ధిదారులను అడిగారు. ఆర్థికాభివృద్ధి సాధించాలి: వితంతు పెన్షన్ పొందుతున్న నాగలక్ష్మితో కలెక్టర్ మాట్లాడుతూ.. కేవలం వ్యవసాయంపైనే ఆధారపడకుండా పాడి పశువులను పెంచుకుంటూ అదనపు ఆదాయం పొందాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ పీడీ రమణారెడ్డి, గోనెగండ్ల తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీఓ మణి మంజరి మరియు ఇతర అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవు





**పట్టుదలతో కష్టపడి చదవండి**

**బాల్య వివాహాలు వద్దు.**

**స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహాలు చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**ఆదోని (పల్లె వెలుగు):**

వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వెనుకబడిన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్ లో కూరగాయలు, ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి, విద్యా బోధన, భోజనం,బాల్య వివాహాలు తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. మొదటగా స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఎండిపోయిన పచ్చిమిర్చి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భోజనం, విద్య,వసతి తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా, ఆహారం నాణ్యత ఎలా ఉంది, సరిపడా ఇస్తున్నారా అని ఆరా తీశారు. వారానికి ఎన్ని గుడ్లు అందిస్తున్నారు , చిక్కీలు వంటి పోషకాహారం అందుతున్నాయా అనే విషయాలను అడిగి కూడా తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, టాయిలెట్ల పరిశుభ్రత, వసతి గృహంలో ఇతర సౌకర్యాలపై విద్యార్థులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అలాగే బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తూ, ఎక్కడైనా అలాంటివి గమనించినట్లయితే వెంటనే ఉపాధ్యాయులు లేదా వార్డెన్ కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలు వద్దని, జీవితంలో స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు. క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి చదవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని కలెక్టర్ ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి రాధిక, బిసి వెల్ఫేర్ అధికారి ప్రసూన, ఎంపీడీవో మణి మంజరి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ నంద్యాల విభాగం ఎన్నికలు

**జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ హరినాథ్.**

**సెక్రటరీగా డాక్టర్ మహబూబ్ బాషా.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**





నంద్యాల జిల్లా కేంద్రంలో గవర్నమెంట్ మెడికల్ కళాశాల పరిధిలో గవర్నమెంట్ డాక్టర్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నంద్యాల విభాగం ఎన్నికల నిర్వహన. డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్ వై.గంగన్న ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. నంద్యాల జిల్లా అధ్యక్షుడిగా డాక్టర్ హరినాథ్, జనరల్ సెక్రటరీగా డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, పూర్వ ఇన్చార్జి సూపరింటెంట్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల, అనస్థీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ లతో పాటు జిల్లా ఉపాధ్యక్షులుగా డాక్టర్ విజయ కుమారి, డాక్టర్ ఎం.సాయి కృష్ణ, డాక్టర్ జె.సూర్య నారాయణ, జాయింట్ సెక్రటరీలుగా డాక్టర్ మొహమ్మద్ రఫీ, డాక్టర్ మన్సూర్ బాషా షేక్, డాక్టర్ రజిని, కోశాధికారిగా డాక్టర్ ఎ.ఎస్. కె.నిరంజన్, కార్యనిర్వాహక సభ్యులుగా డాక్టర్ జి.సుధారాణి, డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ అనిల్ కరణం, డాక్టర్ జయశ్రీ, డాక్టర్ యు.శారద, డాక్టర్ కె.అరుణ జ్యోతి, జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ ఎస్.ఆంజనేయ వరప్రసాద్, డాక్టర్ బి.వి.ఎన్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ టి.బాలాజీ లను అసోసియేషన్ సభ్యులు ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ఉపాధ్యక్ష జనరల్ సెక్రటరీ, సెక్రటరీ తదితర స్థానాలకు ఎన్నికైన అభ్యర్థులకు గవర్నమెంట్ డాక్టర్ అసోసియేషన్ సభ్యులు శుభాభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు.

# నిబద్ధ సేవకుడికి అరుదైన గౌరవం

**పార్టీ ఆవిర్భావం నుండి పార్టీకి సేవలందించిన సాకరే మారుతి రావు.**



**ఆదోని (పల్లె వెలుగు):**



ఈరోజు ఆదోని నియోజకవర్గంలో టిడిపి ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు, అలాగే టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు స్వకుల సాలె సమాజానికి చెందిన సాకారే మారుతీ రావు మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సాకరే మారుతీ రావు మాట్లాడుతూ ఈ నెల 29-03-2026న నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో,పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటి వరకు నిబద్ధతతో సేవలు అందించిన కార్యకర్తలను విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో గౌరవించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తనను సన్మానించడం జీవితాంతం గుర్తుండిపోయే ఘనతగా అభివర్ణించారు. ఇలాంటి గౌరవం లభించడానికి సహకరించిన మీనాక్షి నాయుడు, ఉమాపతి నాయుడు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని సాకరే మారుతీ రావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని సన్మానితులకు అభినందనలు తెలియజేశారు.

# కేజీబీవీల్లో ప్రవేశాల గడువు పెంపు: ఏప్రిల్ 10 వరకు దరఖాస్తుకు అవకాశం

**పల్లె వెలుగు -ప్యాపిలి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల గడువును పొడిగిస్తూ సమగ్ర శిక్ష రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు ఐ ఏ ఎస్ కీలక నిర్ణయం తీసుకున్నారని ఎంఈఓ తెలిపారు.ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు, తల్లిదండ్రుల విన్నపాన్ని మన్నిస్తూ, దరఖాస్తు గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు బుధవారం ప్రకటనలో తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 352 కేజీబీవీల్లో 6, 11 తరగతుల ప్రవేశాలతో పాటు.. 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీకి ఈ ప్రక్రియ జరుగుతోంది. అనాథలు, బడి బయట ఉన్న పిల్లలు డ్రాపౌట్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మరియు బి.పి.ఎల్ వర్గాల బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ప్రవేశాలు కేవలం ఆన్‌లైన్ ద్వారా మాత్రమే స్వీకరించబడతాయి. ఆసక్తి గల వారు వెబ్‌సైట్ సందర్శించి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హత పొందిన విద్యార్థులకు వారి మొబైల్ నంబర్లకు మెసేజ్ ద్వారా సమాచారం అందుతుంది. అలాగే, ఎంపిక జాబితాలను సంబంధిత పాఠశాలల నోటీసు బోర్డుల్లో కూడా ప్రదర్శిస్తారు.దరఖాస్తు ప్రక్రియలో ఏవైనా సమస్యలు ఎదురైతే పని వేళల్లో ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 వరకు ఈ క్రింది హెల్ప్ లైన్ నంబర్లను సంప్రదించవచ్చు 79933 29115 70750 39990 అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# శ్రీ పోతలింగేశ్వర స్వామి ఉచ్చాయోత్సవం, పల్లకి సేవ ఘనంగా నిర్వహణ

**భక్తుల సందడి మధ్య వైభవంగా సాగిన ఉత్సవాలు**





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 01**

హోలగుంద మండలం గజ్జెహళ్లి గ్రామంలో శ్రీ పోతలింగేశ్వర స్వామి ఉచ్చాయోత్సవం మరియు పల్లకి సేవను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం స్వామివారిని అలంకరించిన పల్లకిలో గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు భారీగా పాల్గొని భక్తి శ్రద్ధలతో స్వామివారికి మంగళహారతులు సమర్పించారు. పల్లకి ఊరేగింపు సందర్భంగా సంప్రదాయ వాద్యాలతో గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.గ్రామ పెద్దలు, యువకులు కలిసి ఉత్సవ ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామస్థులు అందరికీ అన్నదానం నిర్వహించారు. శ్రీ పోతలింగేశ్వర స్వామి ఆశీస్సులతో గ్రామానికి శాంతి, సౌభాగ్యం కలగాలని భక్తులు ప్రార్థించారు.

# శ్రీ దేవమ్మ దేవి ఆలయానికి వెండి ఆభరణాల విరాళం





**హోళగుంద పల్లె వెలుగు ఏప్రిల్ 01**

మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలోని శ్రీ దేవమ్మ దేవి ఆలయానికి భక్తుల నుంచి విశేషమైన విరాళం లభించింది. గ్రామానికి చెందిన దాతలు 1 కేజీ 300 గ్రాముల వెండి (కిరీటం, ఖడ్గం) ఆభరణాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఆ వెండి ఆభరణాలను అమ్మవారికి శోభాయమానంగా అలంకరించారు. ఆభరణాలతో అలంకరించిన అమ్మవారి దర్శనం భక్తులను ఆకట్టుకుంది. దాతల ఈ సేవా భావాన్ని గ్రామస్థులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రశంసించారు. ఇటువంటి దాతృత్వ కార్యక్రమాలు గ్రామంలో భక్తి భావాన్ని మరింత పెంపొందిస్తాయని వారు పేర్కొన్నారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం



**మహానంది, పల్లె వెలుగు**

పేదల కళ్ళల్లో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలుగుదేశం పార్టీ మండల క్లస్టర్ ఇంచార్జి  నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఒకటవ తేదీ మధ్యాహ్నంలోపే లబ్ధిదారులందరికీ పింఛన్లను విజయవంతంగా అందజేయడం జరుగుతుందన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు తీసుకురావడామే కూటమి ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, బూత్ కన్వీనర్ నరాల జయచంద్ర రెడ్డి, తెదేపా కార్యకర్తలు, కమిటీ మెంబర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లు తనిఖీ చేసిన సిడిపిఓ వరలక్ష్మి



**సి.బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 01**

సి బెళగల్ మండలంలోని పోలకల్  సెంటర్ 7 బుధవారం కోడుమూరు సిడిపిఓ వరలక్ష్మి అంగన్వాడి కేంద్రాలు తనిఖీలు చేశారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు పౌష్టికాహారము నిత్యవసర సరుకులు ఉచితంగా అందుతాయని తెలిపారు.అలాగే ఆరు నెలల నుండి మూడు ఏళ్లలోపు పిల్లలకు సరుకులు నేరుగా ఇంటికి తీసుకెళ్లేలా ప్యాకేజీలు అందించబడతాయి అదేవిధంగా అంగన్వాడి కేంద్రం నందు  స్టాక్ రిజిస్టర్  పిల్లల హాజరు వంటి రికార్డులు పరిశీలించారు.పిల్లలకు మెనూ ప్రకారం భోజనం అందించాలని అంగన్వాడి టీచర్కు సూచించారు.అలాగే అంగన్వాడీ టీచర్స్, ఆయా సమయపాలన పాటించాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని తెలియజేశారు.ప్రతి అంగన్వాడి కేంద్రం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటలు 30 నిమిషాల వరకు అంగన్వాడి కేంద్రాలు పనిచేయాలి  కేంద్రాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఈ తనిఖీలలో  ఏసీడీపీఓ సుజాత, సూపర్వైజర్లు జరిన బేగం రాజమ్మ పాల్గొన్నారు

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం







**24 వార్డులో పెన్షన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉమాపతి నాయుడు.**

**ఆదోని (పల్లె వెలుగు):**

ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీలో పాల్గొన్న తెలుగు సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఆదోని టిడిపి ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు, టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో 34 వార్డులో, కాజీపుర ఏరియాలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు.ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని పనిచేస్తోందన్నారు. వృద్ధులు,వికలాంగులు, వితంతవులుకు మరియు అర్హులైన ప్రతి ఒక్కరికీ గౌరవప్రదమైన జీవితం అందించాలనే సంకల్పంతో ఎన్టీఆర్ భరోసా వంటి సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు రంగస్వామి నాయుడు, రంగన్న, ఇక్బాల్, డిష్ బాషా, రసూల్, చాంద్ బాషా, హుసేని, అరీఫ్, వార్డు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# 44 కార్మిక చట్టాలను అమలు చేయాలి









**మోడీ ప్రవేశపెట్టిన లేబర్ కోడ్స్ రద్దు చేయాలి.**

**బ్లాక్ డే సందర్భంగా కేంద్ర కార్మిక సంఘాల డిమాండ్.**

**ఆదోని (పల్లె వెలుగు):**

కేంద్ర కార్మిక సంఘాల బ్లాక్ డే ను జయప్రదం చేయాలని ఆదోని పట్టణంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన తెలియజేయడం జరిగింది. ఎస్ గోపాల అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కృష్ణ, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి జి ఎంకప్ప   మాట్లాడుతూ పోరాటా లు ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని కార్మికులు ప్రపంచవ్యాప్తంగా సాధించుకున్నారని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం కార్మికుల పాత చట్టాలను రద్దుచేసి ,కొత్త లేబర్  కోడ్స్ ద్వారా  పెట్టుబడుదారులకు పారిశ్రామిక వ్యక్తులకు ఉపయోగపడుతుంది కానీ కార్మికులకు మాత్రం త్రివర్ణష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేయాలని ఈ రోజు ఏప్రిల్ ఒకటి నుంచి కేంద్ర బిజెపి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని అన్నారు. లేబర్ కోడ్స్ నిరసనగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఐకమత్యంగా రద్దయేంతవరకు పోరాడాలని పిలుపునిచ్చారు. ఇండియా కూటమిలో భాగంగా మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం కూడా 8 గంటల నుండి 12 గంటల వరకు పెంచాలని క్యాబినెట్ తీర్మానం చేసిందని దీని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కావున కార్మికులు కర్షకులు ఐకమత్యంగా పాత కార్మిక చట్టాలు అమలు కోసం కొత్త లేబర్ కోడ్స్ రద్దు కోసం పోరాటం ద్వారా సాధించుకోవాలని పిలుపునిచ్చారు. లేబర్ కోడ్స్ ద్వారా పారిశ్రామిక వేత్తలైన ఆదానే అంబానీ లకు ఉపయోగపడుతుంది కార్మికులకు మాత్రం వేతనాలు పెంచడం జరగదని అన్నారు. కావున కార్మిక వర్గాన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్. కృష్ణయ్య కే అజయ్ బాబు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఓబీ నాగరాజు వైటీ భీమేష్ ఎస్ సుదర్శన్ కల్లుబావిరాజు సిఐటియు నాయకులు తిప్పన్న లక్ష్మన్న, వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం లింగన్న రామాంజనేయులు, ఐఎఫ్టియు నాయకులు నరసన్న మల్లికార్జున మణెమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్







**నేర నియంతరణ, ప్రజల భద్రతకు భరోసా.**

**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ  సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు...అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. రహదారి భద్రత నిబంధనలు... ఉల్లంఘనలపై చర్యలు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్దానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందజేస్తున్న కూటమి ప్రభుత్వం







ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేసిన రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల టౌన్ 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో ఏర్పాటు ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో స్థానిక మంత్రి కుమారుడు రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి.ఫయాజ్ పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో ఫయాజ్ మాట్లాడుతూ ప్రతినెల ఒకటవ తేదీన నిర్వహించే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు పాల్గొనడం జరిగింది అని ఆయన అన్నారు. మొట్టమొదటిసారిగా 200 రూపాయల పెన్షన్ నుండి 2000 రూపాయల వరకు అలాగే 2000 నుంచి 4000 వరకు పెన్షన్ మంజూరు చేసి అవతాతలకు,వికలాంగులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు నేనున్నానంటూ భరోసా ఇచ్చి శభాష్ అనిపించుకుంటున్న ఒక ఘనత కేవలం మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మరాఠీ సూరి,తాటికొండ మహేష్ బాబు,వడ్డే నాగేంద్ర,హిమామ్ హుస్సేన్,కల్కి రాఘవేంద్ర,కోటీశ్వరుడు, ప్రసాద్ రెడ్డి,సౌభాగ్యవతి, మల్లయ్య,జగన్,ఫిరోజ్, ఉమాకాంతయ్య,తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల మెరుగుదలపై దృష్టి







అన్న క్యాంటీన్ల చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ పోతుల వంశీధర్

కర్నూలు నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్

అన్న క్యాంటీన్ల స్థాయి సలహా కమిటీ సమావేశం

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :

అన్న క్యాంటీన్లను మరింత మెరుగుపరిచి పేదలకు నాణ్యమైన ఆహారం అందించడంపై దృష్టి సారించాలని అన్న క్యాంటీన్ల చారిటబుల్ ట్రస్ట్ సిఈఓ పోతుల వంశీధర్ సూచించారు. స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అన్న క్యాంటీన్ల స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని మున్సిపాలిటీల కమిషనర్లతో పాటు నందికొట్కూరు మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు. కమిటీల ఏర్పాటు, అన్న క్యాంటీన్ల విస్తరణ, సేవల మెరుగుదలపై చర్చలు జరిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పేదలకు మూడు పూటల భోజనం అందించే అన్న క్యాంటీన్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఒక్కో వ్యక్తికి మూడు పూటలకు రూ.75 వరకు ఖర్చు చేస్తూ, కేవలం రూ.15కే ఆహారం అందించడం గొప్ప కార్యక్రమమని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ రుచికరంగా వంటలు చేయడంతో పాటు పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలన్నారు. సమావేశంలో సలహా మండలి సభ్యులు పలు సూచనలు చేసి, సేవల మెరుగుదలకు సహకరించాలని అభిప్రాయపడ్డారు.

# బిజెపి కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలి

కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన.

కేసముద్రం, ఏప్రిల్ 01 పల్లె వెలుగు



బుధవారం కేసముద్రం మండల కేంద్రంలోని కల్వల గ్రామంలో సిఐటియు బిల్డింగ్ రంగం, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వ ప్రజా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు విడనాడాలని నిరసన వ్యక్తం చేశారు. బ్రిటిష్ కాలంలో కార్మికులు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక హక్కులను హరించే విధంగా బిజెపి ప్రభుత్వం అవలంబిస్తుందని, కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని, 12 గంటల పని దినాన్ని 8 గంటలకు కొనసాగించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయవద్దని, నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుసంధానంగా విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం నెలకు రూ.26 లు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, అదేవిధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం లేబర్ కార్డు కలిగిన కార్మికులకు టెస్టులు చేయడం వల్ల కార్మికుల నిధులను వృధా చేయడమే తప్ప కార్మికులకు ఎలాంటి ఉపయోగం లేదని టెస్టులను తక్షణమే రద్దు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నిధులను ఇతర సంక్షేమ పథకాలకు మళ్లించడం సరికాదని, ఇతర సంస్థలకు మళ్లించిన నిధులను భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో జమ చేయాలని, సంక్షేమ బోర్డులో పెండింగ్ లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి తాడబోయిన శ్రీశైలం, సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గొడిషాల వెంకన్న, రైతు సంఘం జిల్లా నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మోడెం వెంకటేశ్వర్లు, ఏదునూరి శ్రీనివాస్, చెక్కల కట్టయ్య, ఉప్పలయ్య, వెంకన్న, వెంకటస్వామి, కూనం మల్లేశం తదితరులు నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వి బి జి రామ్ జి ఉపాధి పనులు ప్రారంభం



సి.బెళగల్ పల్లెవెలుగు ఏప్రిల్ 1

సి బెళగల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో వికసిత్ భారత్ జి రామ్ జి ఉపాధి పనులు బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ పనులు సంవత్సరంలో 125 రోజులు చేసుకోవచ్చు ఉపాధి కూలీలు ఉదయం 6 ,7 గంటలకు పని దగ్గర ఉండి హాజరు వేయించుకోవాలి యాప్ కూడా సక్రమంగా పనిచేస్తుంది ఉపాధిపనికివచ్చే కూలీలు 8.9 గంటల పైన పనులకు వస్తే హాజరు సక్రమంగా తీసుకోదు కొలతల ప్రకారం పని చేయాలని వేతన దారులను కోరారు కాబట్టి ఎవరు వలసలు పోకుండా ఉపాధి పనులకు రావాలని ఉపాధి పనులకు వచ్చేవాళ్లు మీ పేర్లు ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా నమోదు చేసుకోవాలి పనికి వచ్చే ప్రతి ఒక్కరు గడ్డపారలు చలికపారులు 2 లీటర్ల మంచినీళ్లు తెచ్చుకోవాలని ఎంపీడీఓ రాణెమ్మ ఏపీవో రామన్న వేతన దారులకు తెలిపారు.

## కార్మికులకు ఉరితాళ్లుగా మారిన లేబర్ కోడులు



కేసముద్రం, ఏప్రిల్ 01 పల్లె వెలుగు

:కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు కార్మికులకు ఉరితాళ్లుగా మారాయని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. బుధవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఎఐటియుసి అనుబంధ ట్రాన్స్ పోర్ట్ హమాలి యూనియన్ సమావేశంలో మంద భాస్కర్ మాట్లాడుతూ బ్రిటిష్ కాలంలోనే కార్మికులకు హక్కులు కావాలని అనేక పోరాటాలు చేయడం ద్వారా కార్మికులకు హక్కులు, చట్టాలు ఏర్పడ్డాయన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్పోరేట్ బడా పారిశ్రామిక శక్తులకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను సవరించి నాలుగు కోడులుగా విభజించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాల వల్ల కార్మికులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు. కార్మికుల శ్రమను కారు చౌకగా దోచుకునేందుకే చట్టాలను సవరించిందన్నారు. ఇప్పటికే బిజెపి పాలిత రాష్ట్రాలలో 8 గంటల పని దినాన్ని 12 గంటల పని దినాలుగా మార్చిందన్నారు. ఈ విధానం బిజెపి సర్కార్ కార్మికుల త్యాగాలను, పోరాటాలను కించపరచడమేనన్నారు. ఒకవైపు నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, కార్మికుల రేట్లు దానికి అనుకూలంగా పెరగడం లేదని విమర్శించారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నల్గొండ వెంకన్న, ఎస్కె మౌలానా, ఉప్పలయ్య, వెంకన్న, పాషా, పయ్యావుల వెంకన్న, జిలాని తదితరులు పాల్గొన్నారు.

## గాలీవాన బీభత్సం రైతుకు 'అకాల' దెబ్బ

బోధన్, ఏప్రిల్ 01 పల్లె వెలుగు



అకాల వర్షం అన్నదాతలను దెబ్బ కొట్టింది. గాలీవాన బీభత్సం రైతుల ఆశలపై నీళ్లు గుమ్మరించింది. అన్నదాతలపై ప్రకృతి పగ బట్టిందా అన్నట్టుగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు పెనుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పెనుగాలులతో కూడిన వర్షం రైతాంగానికి తీరని నష్టం మిగిల్చింది. 2,559 ఎకరాల్లో పంట నష్టంనేలరాలిన వరి, మామిడి దిక్కుతోచని స్థితిలో రైతాంగం ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకోలు అకాల వర్షం అన్నదాతలను దెబ్బ కొట్టింది. గాలీవాన బీభత్సం రైతుల ఆశలపై నీళ్లు గుమ్మరించింది. అన్నదాతలపై ప్రకృతి పగ బట్టిందా అన్నట్టుగా సోమవారం రాత్రి నుంచి మంగళవారం తెల్లవారుజాము వరకు పెనుగాలులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో పెనుగాలులతో కూడిన వర్షం రైతాంగానికి తీరని నష్టం మిగిల్చింది. మొత్తంగా 2,559 ఎకరాల్లో పంటలు దెబ్బ తిన్నట్లు వ్యవసాయ శాఖ ప్రాథమికంగా అంచనా వేసింది. అందులో అత్యధికంగా వరి పంటలకే నష్టం వాటిల్లింది. 2,209 ఎకరాల్లో వరిపైరు దెబ్బ తిన్నట్లు గుర్తించారు.

## మద్దికుంట్ల వెంకన్న మృతి పార్టీకి తీరనిలోటు

**సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి**



**సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 01 పల్లె వెలుగు**

సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడ కు చెందిన సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మద్దికుంట్ల వెంకన్న మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. ఈరోజు సూర్యాపేట పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్న కుడకుడ 15 వ వార్డుకు చెందిన సిపిఎం నాయకులు మద్దికుంట్ల వెంకన్న అనారోగ్యంతో మృతి చెందడంతో వారి భౌతిక గాయం పై ఎర్రజెండా కప్పి, పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పార్టీ కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం వెంకన్న ముందు వరుసలో ఉండి సిపిఎం పార్టీ నిర్వహించిన అనేక పోరాటాల్లో పాల్గొన్నాడని అన్నారు. రైతు సంఘం నాయకుడిగా రైతన్న ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని తెలిపారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆత్మహత్యలు నివారించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన అనేక పోరాటాలలో వెంకన్న పాల్గొన్నాడనీ తెలిపారు. వెంకన్న మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ పక్షాన వారి కుటుంబానికి సంతాపం సానుభూతి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టిపిసీసీ సాంస్కృతిక సేన జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**తుంగతుర్తి ఏప్రిల్ 01 పల్లె వెలుగు**

టిపిసీసీ సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సాంస్కృతిక సేన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్ ప్రకటించారు.బుధవారం తుంగతుర్తి మండలం కేంద్రంలోని దివంగత నేత,మాజీ మంత్రి రాశీరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సాంస్కృతిక సేన రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రఘు ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లా నూతన కమిటీని పూర్తి స్థాయిలో వేయడం జరిగిందని,దీనిపై భవిష్యత్ ప్రణాళికను కూడా త్వరలోనే రూపొందించనున్నట్లు పేర్కొన్నారు.ఏఐసిసి కమిటీ సభ్యులు రాశీరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి సూచన మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, రైతు వ్యవసాయ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సలహాలతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. నూతన కమిటీ సభ్యులు. జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ కుమార్,జిల్లా కార్యదర్శి సంపతి విష్ణు,సహాయ కార్యదర్శి వల్లాల ఖాజా,జిల్లా ప్రచార కార్యదర్శి వెంకటేష్,సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ వంగూరి నరేష్,మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు ఎర్ర రాధిక,జిల్లా ఉపాధ్యక్షులు శాంతి,సరస్వతి,తుంగతుర్తి మండల ప్రధాన కార్యదర్శి జలంధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో తుంగతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.అంతకు ముందు దివంగత నేత రాంరెడ్డి దామోదర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## కెజిబివి దరఖాస్తు గడువు పొడిగింపు




**అమరావతి బ్యూరో : పల్లె వెలుగు**

కెజిబివి దరఖాస్తు గడువును పొడిగిస్తున్నట్లు సమగ్రశిక్ష డైరెక్టరు బి శ్రీనివాసరావు వెల్లడించారు. 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను సమగ్రశిక్ష స్వీకరించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటో తేదీతో ముగిసిన గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభ్యర్థన మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇప్పటి వరకు దరఖాస్తు చేయనివాళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్, ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే పరిగణిస్తామని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 7993329115, 7075039990 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు





**జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన కళ్యాణ వేదిక**

**శ్రీరాముడు, శ్రీవారి అనుగ్రహంతో ప్రజా రాజధానిగా అమరావతి**

**ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి:**

ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి సన్నిధిలో బుధవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సీతారాముల దివ్య కళ్యాణోత్సవం అనంతరం కళ్యాణ వేదిక వద్ద భక్తులను ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌ. శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. జై శ్రీరామ్ నినాదాలతో ముఖ్యమంత్రి వేదికపై తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఒంటిమిట్ట శ్రీరాముడు మరియు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి అనుగ్రహంతో ఆంధ్రప్రదేశ్‌లో రామరాజ్యం స్థాపన జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఒంటిమిట్టలోని ప్రాచీన శ్రీ కోదండరామాలయాన్ని టీటీడీ ఆధీనంలోకి తీసుకుని అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ పుణ్యక్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఇటీవల పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసే బిల్లుకు ఆమోదం లభించినట్లు వెల్లడించిన ముఖ్యమంత్రి, దేవేంద్రుడు పాలించిన దేవతల రాజధాని అమరావతి స్ఫూర్తితో ప్రజల రాజధానిని అభివృద్ధి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం శ్రీరాముడు, శ్రీవారి ఆశీస్సులు కోరినట్లు తెలిపారు. కళ్యాణ వేదిక వద్ద భారీగా తరలివచ్చిన భక్తజన సమూహం మధ్య జై శ్రీరామ్ నినాదాలు మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో నిర్వహించుకోవాలి :కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

**సూర్యాపేట కలెక్టరేట్ ఏప్రిల్ 01 పల్లె వెలుగు**



మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు. ఏప్రిల్ నెలలో నిర్వహించు కోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల పై బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని వారి సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మహనీయుల చరిత్ర అందరికీ తెలిసేలా విద్యా సంస్థల్లో వ్యాచరచన పోటీలు నిర్వహించాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రణాళిక బద్ధంగా ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కార్యక్రమం జరుగు ప్రదేశంలో మంచినీరు, టెంట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమాజం అంటే అన్ని వర్గాల ప్రజలు ఒక్కటేనని కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజా ప్రతినిధులను, నాయకులను, ప్రజలను కార్యక్రమానికి ఆహ్వానించాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించేందుకు నేడు మున్సిపాలిటీ, గ్రామపంచాయతీలో గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ప్రజలు తమ సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. సమాజంలో మార్పు రావడానికి అందరి సహకారం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధి కొరకు ఎస్సి సబ్ ప్లాన్ తీసుకురావడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి సమగ్రంగా అందరూ కలిసి ముందుకు వెళ్తే భవిష్యత్లో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అమ్మ ఆదర్శ, గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు, మరమ్మతుల కొరకు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించడం జరిగిందని మరియు అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, కాస్మోటిక్ చార్జీలు అందించడం జరుగుతుందని, మిగిలిన సమస్యలపై నివేదిక అందిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలో పరిష్కరిస్తామని వెల్లడించారు. తుంగతుర్తి లో 5 లక్షలతో నిర్మిస్తున్న అంబేద్కర్ భవన్ కోసం ప్రత్యేక కేటగిరి కింద నిధులు మంజూరు చేస్తామని, ఏప్రిల్ 14 వరకు అన్ని పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామని ప్రకటించారు. అట్రాసిటీ కేసులను పరిష్కరిస్తామని, ప్రభుత్వం ఎస్సి కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరు చేసిందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సి, ఎస్టీ, బీసీ గురుకులలో ప్రత్యేక నిఘా పెట్టి ఎక్కడ తప్పులు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాకు మంజూరైన 03 యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల పనులు పురోగతిలో ఉన్నాయని, వారం వారం పనుల పురోగతిపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి,జిల్లా సంక్షేమ అధికారులు దయానందరాణి, శంకర్, నరసింహారావు నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, జీడి బిక్షం, ఈద ప్రవీణ్, వల్దాసు లక్ష్మీ శ్రీనివాస్, పడిదల సైదులు, ఇందు శ్రీ అనిల్ ములకలపల్లి రాములు, నెమ్మది వెంకటేశ్వర్లు, దున్న శ్యామ్, వల్లపట్ల దయానంద్, కోట గోపి, బొజ్జ సైదులు, చింత బాబు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం జన్‌మన్ బిల్లుల చెల్లింపుల్లో అవినీతి

**పునాదులు, మొండిగోడలకే గృహాలు పరిమితం : లోకనాథం**

**అరకులోయ (అల్లూరి జిల్లా) :**



కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన పిఎం జన్‌మన్ పథకం కింద నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లుల విడుదలలో అవినీతి జరుగుతోందని, కమీషన్ లేకుండా హౌసింగ్ అధికారులు చెల్లింపులు చేయడం లేదనిసిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం అన్నారు. బిల్లులు చెల్లించకపోవడంతో మొండి గొడలకే ఇళ్లు పరిమితమయ్యాయని తెలిపారు. బుధవారం అల్లూరి జిల్లా అరకులోయ మండలం పద్మాపురం పంచాయతీ బొండంగూడ గ్రామంలో సిపిఎం బృందంతో కలిసి ఆయన పర్యటించారు. లబ్ధిదారుల ఇళ్లను పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడి సమస్యలనడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూడ కేంద్ర ప్రభుత్వం బిల్లులు చెల్లించకపోవడంతో పిఎం జన్‌మన్ ఇళ్లు పూర్తికాక పునాదులు, మొండి గోడలకే పరిమితమయ్యాయని తెలిపారు. 25 వేలకుపైగా అర్హులు ఉన్నప్పటికీ 500 మంది ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని పేర్కొన్నారు. పిఎం జన్‌మన్ పథకంలో జరిగిన అవినీతిపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హౌసింగ్ పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేసి, లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామనిహెచ్చరించారు. పివిటిజి తెగల సంక్షేమానికి ప్రత్యేక పథకాలు ఉన్నప్పటికీ, నిధులు విడుదల చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. అంత్యోదయ రేషన్ కార్డులు ఉన్న పివిటిజి కుటుంబానికి 35 కిలోల బియ్యం సక్రమంగా అందడం లేదని, అడవి తల్లి బాట ప్రకటన ప్రచారార్భాటానికే పరిమితమయ్యిందని తెలిపారు.

# జిల్లాలో 11 వ సారి బాధితులకు మొబైల్స్ అందించిన ఎస్పీ నరసింహ

**జిల్లా పరిధిలో పోగొట్టుకున్న, చోరీకి గురైన సుమారు 20 లక్షల విలువగల 106 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేత. ప్రతి ఒక్కరూ చట్టపరిదిలో బాధ్యతగా నడుచుకోవాలి.**

సూర్యాపేట క్రైమ్ ఏప్రిల్ 01 పల్లె వెలుగు

సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 106 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి జిల్లా ఎస్పీ నరసింహ చేతుల మీదుగా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో 11వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల పోగొట్టుకున్న, చోరీకి గురైన భాదితులకు అందజేయడం జరిగింది. సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో మొబైల్ ఫోన్ ప్రతి ఒక్కరికీ నిత్యవసరమైనది, దీనిని కమ్యూనికేషన్ కోసం, ఆన్లైన్ విద్య కోసం, ఆర్థిక పరమైన అంశాలకు వినియోగిస్తున్నాం, మన యొక్క విలువైన సమాచారం బ్యాంక్ అకౌంట్స్, పాస్ వర్డ్స్, సోషల్ మీడియా అకౌంట్స్, వ్యక్తిగత ఫోటోలు మొదలైన వంటివి ఫోన్ లో నిక్షిప్తం చేసుకుంటున్నాము అన్నారు, మొబైల్ చోరికి గురైనా, పోగొట్టుకున్నా అందులో ఉన్న సమాచారం పోతుంది. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాస్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహ డబ్బులను కూడా కోల్పోవడం జరుగుతున్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారు, ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేశారు. పోలీసు ప్రజల ఆస్తుల రక్షణలో అనుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుంది, తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదు,



సామాన్యుల పట్ల మాత్రమే ఫ్రెండ్లీ పోలీస్ అన్నారు. ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోర్టల్ నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి పెద్ద మొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు. రోడ్డు భద్రత చర్యలు పాటించాలి. ప్రయాణ సమయంలో జాగ్రత్తలు పాటించాలి, వాహనాలు నడిపేటప్పుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలి, ప్రతి ప్రయాణం సురక్షిత గమ్యం చేరడం లక్ష్యంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. రోడ్లపై ప్రయాణం చేసే సమయంలో అత్యంత అప్రమత్తంగా వాహనాలు నడపాలి, కుటుంబ పెద్ద కు రోడ్డు ప్రమాదం సంభవించి ప్రాణాలు కోల్పోయే కుటుంభం పెద్ద దిక్కు కోల్పోతుంది అన్నారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీసు శాఖ అరైవ్ అలైవ్ అనే భద్రత మహా ఉద్యమ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రోడ్డు భద్రత అపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం అన్నారు. అత్యాశకు పోవద్దు ప్రజలు అత్యాసకు పోయి సైబర్ మోసాల బారిన పడోద్దు తక్కువ వడ్డీకి లోన్స్ ఉన్నాయి, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించవచ్చు, బహుమతులు వచ్చాయి అంటే నమ్మి అపరిచితులకు డబ్బులు పంపవద్దు, వ్యక్తిగత వివరాలు చెప్పవద్దు, మీ పిల్లలు డ్రగ్స్, అమ్మాయిల రవాణా లాంటి కేసుల్లో చిక్కుకున్నారు డిజిటల్ అరెస్ట్ చేస్తాం అని సి.బి.ఐ ,సిఐడి లాంటి దర్యాప్తు సంస్తల పేర్లు చెప్పి డబ్బులు కడితే కేసు నుండి తప్పిస్తాము అంటారు ఇది నమ్మవద్దు డిజిటల్ అరెస్ట్ అబద్దం అన్నారు. ప్రతి పౌరుడు యూనిఫాం లేని పోలీస్ పోలీసు మీకోసం ఉన్నారు, ప్రజా భద్రతలో అనుక్షణం కృషి చేస్తున్నాము, మీ ప్రాంతాల్లో జరుగుతున్న అశాంఘిక చర్యలు, అక్రమ రవాణా పై పోలీసుకు సమాచారం ఇవ్వాలి, సమాజంలో జరుగుతున్న అసాంఘిక చర్యలు, అక్రమాలు, అక్రమ రవాణా లాంటి వాటిపై ప్రశ్నించే ప్రతిఒక్కరు యూనిఫాం లేని పోలీసు, వీటిపై మాకు సమాచారం ఇవ్వండి మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం అన్నారు, ప్రజలు పోలీసులకు మిత్రులుగా ఉంటూ నేరాల నివారణలో భాగస్వామ్యం కావాలి అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ సైబర్ వారియర్స్, డ్రగ్స్ నిర్మూల వారియర్స్ లాగా ఉండాలి వీటిపై సమాచారం ఇస్తే మీరు పోలిసుతో భాగస్వామ్యం అయినట్లే, సైబర్ మోసాల గురించి చుట్టుపక్కల వారికి అవగాహన కలిగించాలి. పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలిపిన మొబైల్స్ పొందిన బాధితులు.. పోయిన మొబైల్ ఫోన్లు మళ్లీ దొరకదనుకున్న బాధితులు జిల్లా పోలీసులు టెక్నాలజీ ఉపయోగించి ఫోన్ రికవరీ చేసి అందించినందుకు సంభందిత బాధితులు ఎస్పీ కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

# ఇరాన్‌పై పోరు -పెద్దన్నకు బేజారు

ఏప్రిల్ 01 పల్లె వెలుగు

ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా-ఇజ్రాయిల్ దుష్ట కూటమి ఇరాన్‌పై ప్రారంభించిన దాడులకు ముందు వారు అనుకున్నది ఒకటి. అయింది, అవుతున్నదీ మరొకటి. ఉన్మాదంతో ట్రంప్ ఏం మాట్లాడుతున్నాడో, ఏం చేస్తున్నాడో చూస్తున్నాం. ఇది రాస్తున్న సమయానికి హోర్ముజ్ జలసంధిని ఇరాన్ తెరవకపోయినా దాడులను ముగించాలనుంది అన్నట్లుగా వార్తలు వచ్చాయి. అయినప్పటికీ భీకర దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దాడులు ఐదవ వారంలో ప్రవేశించాయి. కాల్పుల విరమణ చర్చల సంగతి ఎటూ తేలలేదు, అమెరికా షరతులకు లొంగేది లేదని ఇరాన్ కరాఖండిగా చెప్పింది. పరిస్థితి ఇలా ఉంటే పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచంలో తలెత్తే ఆర్థిక సమస్యల గురించి చర్చ మొదలైంది. నెల రోజులు దాటిన యుద్ధంతో చమురు నుంచి ఆహారం వరకు ప్రభావితం అవుతున్నాయి. అమెరికాకు మంగళవారం నాటి వరకు 36 బిలియన్ డాలర్లకు పైగా నష్టం జరిగింది. ప్రతి సెకనుకు 11,574 డాలర్లు (డాలరకు 95 రూపాయలు) ఖర్చు అవుతున్నాయి. ప్రపంచం 1970 దశకం నాటి స్టాగ్‌ఫ్లేషన్‌కు (ఆర్థికరంగం గిడసబారటం, ధరలు, నిరుద్యోగం పెరుగుదల దీని లక్షణాలు) గురవుతుందా అని కొందరు సందేహిస్తుండగా పరిస్థితి తీవ్రంగా ఉంది తప్ప అలాంటి అవకాశం లేదని మరికొందరంటున్నారు. అమెరికాలో గడచిన తొమ్మిది నెలల్లో మూడుసార్లు అక్కడి కార్మికవర్గం రాజులు లేరు, రాజరికాలు లేవు అంటూ ట్రంప్‌నకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశారు. తొలిసారి 50, రెండవసారి 70, మూడవసారి 90 లక్షల మంది పాల్గొన్నారు. మూడవసారి మార్చి చివరి వారంలో జరిగిన ప్రదర్శనల్లో అమెరికాలో జరిగిన రోజునే వివిధ ఖండాలలోని పన్నెండు దేశాలలో కార్మికులు స్థానిక సమస్యలను తీసుకొని ప్రదర్శనలు జరపటం విశేషం. అమెరికా వినియోగదారులపై భారం ఎలా పడిందంటే ఫిబ్రవరి నెలలో జాతీయ సగటు గ్యాస్ ధర 2.98 డాలర్లు ఉంటే ఆదివారం నాడు అది 3.98 డాలర్లు ఉంది. సరఫరా, ధరల నియంత్రణలో భాగంగా 32 దేశాలు, 13 సహదేశాలు (వీటిలో మన దేశం లేదు) సభ్యులుగా ఉన్న అంతర్జాతీయ ఇంధన సంస్థ (ఐఇఏ) తన పర్యవేక్షణలో ఉన్న 120 కోట్ల పీపాల చమురులో 40 కోట్లను మార్కెట్లోకి విడుదల చేసింది. ఆ సంస్థ నిబంధన ప్రకారం ప్రతి



సభ్యదేశం 90 రోజులకు సరిపడా చమురు ఉత్పత్తులను నిల్వ చేసుకోవాలి. ఈ యుద్ధం ప్రపంచ చమురు మార్కెట్ చరిత్రలో సరఫరా విచ్ఛిన్నంలో అతి పెద్దదని ఆ సంస్థ పేర్కొన్నది. దీనికి ట్రంప్ బాధ్యుడని వేరే చెప్పనవసరం లేదు.ఇరాన్‌పై దాడుల తరువాత అనేక దేశాల్లో స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. వాటి విలువ ఎంత అన్నది స్పష్టంగా చెప్పలేము. మన దేశంలో రూ.51 లక్షల కోట్లు నష్టపోయినట్లు అంచనా, ఇంకా పతనం కొనసాగితే నష్టాలు పెరుగుతాయి. అమెరికాలో జతకూర్చిన సమాచారం ప్రకారం ఒక్క రోజులో ఎస్ అండ్ పి 500 సూచిక 1.66 శాతం పతనంతో ఒక లక్ష కోట్ల డాలర్లు, నాస్‌డాక్ 2.09 శాతం పతనంతో ఆరు వందల బిలియన్ డాలర్లు, డౌ సూచిక 1.2 శాతం పతనం 300 బి. డాలర్లు మొత్తం ఒక్క రోజులో 1.2 లక్షల కోట్ల డాలర్లు ఆవిరైంది. ఈ ఏడాది చివరి నాటికి అమెరికా మాంద్యంలోకి వెళ్లేందుకు 37 శాతం అవకాశాలున్నట్లు పోలీ మార్కెట్ అంచనా వేసింది. కార్పొరేట్ కంపెనీలు పెరిగిన ఖర్చులను వినియోగదారుల మీద మోపితే ద్రవ్యోల్బణం పెరుగుతుంది, పెట్టుబడులు పెట్టేవారు ఆచితూచి అడుగేస్తారు, నియామకాలు తగ్గిపోతాయి. అమెరికాలో ఉత్పత్తి అయ్యే డబ్ల్యుటిఐ రకం ముడి చమురు ధర 2025 డిసెంబరులో 57 డాలర్లు ఉంటే ఇది రాసిన సమయంలో 102 డాలర్లు ఉంది. దీనికి అనుగుణంగానే అమెరికాలో ధరలు పెరిగాయి. ఫిబ్రవరిలో విమాన ఇంధనం పీపా ధర 99 డాలర్లు ఉంటే మార్చి నెల 20న 197 డాలర్లకు పెరిగింది. స్లోక్ అనే ఆర్థికవేత్త జనవరిలో అమెరికా ఆర్థిక స్థితి గురించి ఆశాభావం వెలిబుచ్చాడు. ఎప్పుడైతే ట్రంప్ యుద్ధాన్ని ప్రారంభించాడో ఇప్పుడా పెద్దమనిషి స్టాగ్‌ఫ్లేషన్ అవకాశాల గురించి హెచ్చరించాడు.ముందే చెప్పుకున్నట్లు డోనాల్డ్ ట్రంప్ అనుకున్నది ఒకటి. జరుగుతున్నది మరొకటి. పశ్చిమాసియా సంక్షోభాన్ని ట్రంప్ ఎలా ముగిస్తాడో తెలియదు. స్వస్థి పలకటం అనివార్యం, అయితే అది అమెరికా నిర్దేశించినట్లు కాదు. ఇప్పుడు ఇరాన్ తన షరతులను ముందుకు తెస్తున్నది, ఇది ట్రంప్ కలలో కూడా ఊహించి ఉండడు. పెట్రో డాలర్‌ను సవాలు చేస్తూ చైనా యువాన్‌తో లావాదేవీలు జరిపేవారి నౌకలను హోర్ముజ్ జలసంధి నుంచి అనుమతిస్తామని అది ప్రకటించింది. ఆ కరెన్సీలోనే అది కప్పం వసూలు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. ఇరాన్ యుద్ధం చైనా పెట్రో యువాన్‌కు శక్తినిస్తుందని అమెరికా డాలర్ ఆధిపత్యం బలహీనపడుతుందని ఈ పరిణామాల గురించి హాంకాంగ్ నుంచి వెలువడే సౌత్ చైనా మోర్నింగ్ పోస్ట్ పత్రిక వ్యాఖ్యానించింది. ఇతర దేశాలను తన అదుపులో ఉంచుకొనేందుకు తనకు అనుగుణంగా ఆడించేందుకు ఉక్కిరి బిక్కిరి చేసే అంశాలుగా ప్రపంచంలోని చమురు సంపద, ఇతర వనరులను వినియోగించుకొనేందుకు వాటి మీద అదుపు సాధనకు అమెరికా ఎప్పుడో ఎత్తువేసింది. ఇప్పుడు అనూహ్యంగా గల్ఫ్ ప్రాంతంలో ఇరాన్ అదే పాత్ర పోషించాలని చూస్తోంది. సూయజ్ కాలువ ద్వారా మధ్యధరా సముద్రంలో ప్రవేశించిందేకు పర్షియా గల్ఫ్-ఎర్ర సముద్రాన్ని అనుసంధానం చేసే అల్ మండాబ్ జలసంధిని కూడా ఎమెన్ ద్వారా తన అదుపులోకి తెచ్చుకుంటామని హెచ్చరించింది. అదే జరిగితే ఐరోపా దేశాలను కూడా అది ఒక ఆట ఆడించగలదు. అమెరికా అనుసరిస్తున్న మొరటు సూత్రం ఒక్కటే. ఎవరినైనా అదుపులోకి తెచ్చుకోవాలంటే అంతర్జాతీయ సూత్రాలను పక్కన పెట్టు, జనం మీద బాంబులు వేసి చంపు, దేశాలను నాశనం చేయి, అప్పుడు జనం నిరాశతో లొంగిపోతారు. అమెరికా అడుగుజాడల్లో నడుస్తున్న ఇజ్రాయిల్ పాలస్తీనా ప్రాంతమైన గాజాలో చేసింది అదే. ఆసుపత్రులు, స్కూళ్లు, సహాయ కేంద్రాలు వేటినీ వదలకుండా నాశనం చేసింది. 70 వేల మందికి పైగా పిల్లలు, మహిళలను చంపివేసింది. ఆ ప్రాంతాన్ని మరుభూమిగా మార్చింది. అయినప్పటికీ హమాస్‌గానీ, పాలస్తీనియన్లుగానీ ఇజ్రాయిల్‌కు లొంగలేదు. ఇప్పుడు ఇరాన్ కూడా యావత్ ప్రపంచానికి అదే సందేశమిచ్చింది. మీ మీద దాడి చేసే ఉద్దేశం మాకు లేదు, మీ అధినేత అయాతుల్లా అలీ ఖమేనిని పదవి నుంచి తొలగిస్తే మీకు రక్షణ కల్పిస్తాం, లేకపోతే దాడులు చేస్తాం అని మెరికా తొలి రోజుల్లో బెదిరించింది. ఆడపిల్లలు చదుకొనే పాఠశాల మీద అమెరికా వేసిన దుర్మార్గం గురించి తెలిసిందే. ఇప్పుడు వేరేగా మాట్లాడుతోంది.

# లేబర్ కోడ్లను రద్దు చేయాలి

మదనపల్లె అర్బన్ ఏప్రిల్ 01 పల్లె వెలుగు



కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసు కొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిఐటియు ఆధ్వ ర్యంలో బ్లాక్ డే నిరసన కార్యక్రమాన్ని కార్మిక సంఘాల పిలుపు మేరకు మదనపల్లెలో కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి టి.హరిశర్మ, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసులు మాట్లాడుతూ కార్మికవర్గానికి నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.30 వేలు అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ సామాజిక ఆరోగ్య భద్రత కొరవడితే తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు బానిసలుగా కార్మికులను మార్చే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, 36 కోట్ల మంది కార్మిక వర్గం ఫిబ్రవరి 12న సమ్మె చేసినప్పటికీ కేంద్ర బిజెపి ప్రభుత్వం పట్టించుకోకుండా ఏప్రిల్ 1వ తేదీ నుండి అమలు చేయాలని నిర్ణయించడం దుర్మార్గ మన్నారు. అదానీ, అంబానీ సేవలో తప్ప కార్మిక సంక్షేమం, సామాజిక భద్రత ఏ మాత్రం పట్టించు కోకుండా లేబర్ కోడ్స్ అమలు చేయటంపై నిరస నగా బ్లాక్ డే నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు, మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నాయకులు రామకృష్ణ, రాజు, కృష్ణప్ప, తుల సమ్మ, శంకరమ్మ, సంగీత, వెంకటరమణ పాల్గొన్నారు. రాయచోటి టౌన్ : కార్మిక సంక్షేమం కోసం రక్షణగా ఉన్న 28 రకాల చట్టాలను రద్దు చేసి యాజమాన్యాలకు, ప్రభుత్వాలకు లాభం చేకూర్చే నాలుగు లేబర్‌కోడ్‌లను ఏప్రిల్ ఒకటి నుండి అమలు చేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వం తీరును నిరసిస్తూ బ్లాక్ డేగా పరిగణిం చామని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. బుధవారం దేశవ్యాప్త నిరసనలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సిఐటియు, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా నాయకులు ఎం.సుధీర్ కుమార్, రైతు సంఘశీ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ఎంపీలు ఎక్కువ ఉన్నారని, కార్మికుల నడ్డి విరిచి కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్స్ అమలు చేయడం దారుణమని తెలిపారు. బిజెపి వైఖరికి కార్మిక వర్గం గట్టి బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డా యన్నారు. రాచరిక వ్యవస్థలో ప్రజల్ని బానిసలుగా చూసిన రాజులు చరిత్ర హీనుల యారని, కాల గర్భంలో కలసి పోయారని పేర్కొ న్నారు. కార్మిక వర్గం చైతన్య వంతమైన రోజున బిజెపికి ఉనికి ఉండదని హితువు పలికారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శంకరయ్య, అక్బర్, శ్రీను దేవా, రమణ, మల్లికార్జున, పార్వతి పాల్గొన్నారు.

# టూరిజం అభివృద్ధి కి తోడ్పాటు



-రామాపురం ఏప్రిల్ 01 పల్లె వెలుగు

రవాణా శాఖ తోడ్పాటు రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి రవా ణా శాఖ తోడ్పాటు తప్పక అందిస్తుందని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో బుధవారం రవాణాశాఖ ఉన్నతాధికారులు అఖిలభారత పర్యాటక బస్సు యజమానుల సంఘం సభ్యులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ప్రోత్సాహంగా ఇతర రాష్ట్రాలలో నమోదైన 700 నుండి 800 బస్సులను ఆంధ్రప్రదేశ్‌కు బదిలీ చేసు కునేలా బస్సు యజ మానులను ప్రోత్సహిం చడానికి తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందుకోసం త్రైమాసిక టాక్స్‌లో ఒక్కొక్క సీటుకు రూ.4వేల నుంచి రూ.2500 కు తగ్గిస్తున్నట్లు హామీనిచ్చారు. ఈ చర్య వల్ల బస్సు యజమానులతో పాటు ప్రయా ణికులకు లబ్ధి చేకూరుతుందన్నారు. బస్సుల ఫిట్ నెస్ నిర్ధారించడానికి క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించడం ప్రమాదాలను నియం త్రించి భద్రత వ్యవస్థ ప్రతిష్టం చేస్తామన్నారు. సమస్యల పరి ష్కారానికి సీనియర్ అధికారులతో కూడిన ప్రత్యేక కమిటీ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తుంద న్నారు. ఎఐటిపి బస్సు నివాగులను ప్రోత్సహిం చడానికి పనిచేస్తుందని హామీ ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎంటి. కృష్ణబాబు, రవాణాశాఖ కమిషనర్ మనీషకుమార్ సిన్హా, భారత అఖిలభారత పర్యా టక బస్సుల యజమానుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఎంపిపి స్కూల్‌లో మంత్రి ఆకస్మిక తనిఖీ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన అధికారులతో ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తూ నాణ్యమైన పౌష్టిగా ఆహారం అందించాలనే సంకల్పంతో సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంలో అధికారులు, వంటఏజెన్సీలు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మధ్యాహ్నం భోజనం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయచంద్ర, పాఠశాల ఉపాధ్యా యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నిధులు, ఆదాయాల దిగకోత మున్సిపల్ బాండ్లు

**ఏప్రిల్ 01 పల్లె వెలుగు**

మున్సిపల్ బాండ్లు, అంతర్జాతీయ, దేశీయ బ్యాంకు రుణాలతో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య ( పిపిపి ) విధానాల ద్వారా రాష్ట్రంలో మున్సిపల్ పట్టణ, నగర పాలక సంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసింది. మున్సిపల్ బాండ్ల ద్వారా రూ.4500 కోట్లు సేకరిస్తున్నట్లు ప్రకటించింది. మరో వెయ్యి కోట్లు పట్టణ ఛాలెంజ్ పథకంలో ప్రోత్సాహకంగా అందించే నిధులను కూడా మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ రుణాలను సేకరించటానికి రాష్ట్రంలో 93 మున్సిపల్, నగర పాలక సంస్థల్లో మున్సిపల్ బాండ్ల జారీకి ఉన్న అవకాశాలపై అధ్యయనం కూడా జరిపినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

మున్సిపల్ బాండ్ల ద్వారా సేకరించే రుణాలను 9 నుండి 15 ఏళ్లలో తీర్చేయడానికి ఒక్కొక్క మున్సిపల్ పట్టణ, నగరపాలక సంస్థల్లో ఐదు నుంచి పది వార్డుల్లో ఆస్తిపన్ను ఆదాయాన్ని ఎస్క్రో ఖాతా (ప్రత్యేక ఖాతా)లో వేసి తిరిగి చెల్లించటానికి రుణ ప్రణాళికను తయారుచేశారు.

మున్సిపల్ సంస్థ తన పరిధిలో మౌలిక సదుపాయాల కల్పన కోసం బహిరంగ మార్కెట్ నుండి అప్పు తీసుకునేందుకు జారీ చేసే పత్రాన్నే మున్సిపల్ బాండ్ అంటారు. తీసుకున్న అప్పుపై మున్సిపల్ సంస్థ ప్రతి ఏడాది వడ్డీ చెల్లిస్తుంది. బాండ్ కాల పరిమితి ముగిసిన తరువాత అసలు తిరిగి చెల్లించాల్సి వస్తుంది. గత మూడు దశాబ్దాల నుండి దేశంలో పట్టణ రంగంలో ప్రైవేటీకరణ సంస్కరణల అమలు కోసం ప్రపంచ బ్యాంకు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నది. ఇందుకోసం ప్రత్యేక నిధులు, రుణాలను కూడా ఇస్తున్నది. 2026-27 కేంద్ర బడ్జెట్లో ప్రవేశ పెట్టిన అర్బన్ ఛాలెంజ్ ఫండ్ పథకానికి, గతంలో ప్రవేశ పెట్టిన జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం, స్వచ్ఛ భారత్, స్మార్ట్ సిటీ, అమృత్ పథకాలన్నింటికి ప్రపంచ బ్యాంకు రుణాలు ఇచ్చింది. భారత దేశంలో మున్సిపల్ పట్టణ సంస్థలు సొంత ఆదాయ వనరులు పెంచుకోకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పరాధీన సంస్థలుగా ఆధారపడుతున్నాయని దుష్ప్రచారాన్ని ఒక పథకం ప్రకారం ప్రపంచ బ్యాంకు చేస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధార పడకుండా ఆస్తి పన్ను, యూజర్ చార్జీల పెంపు, మౌలిక సదుపాయాల ప్రైవేటీకరణ, రుణాల సేకరణ విధానాల ద్వారా స్వయం సమృద్ధి సాధించాలని ఆదేశిస్తున్నది. అలాగే మున్సిపల్ బాండ్ల విధానం ప్రవేశపెట్టి 19 ఏళ్ళైనా ఇప్పటికీ దేశంలో కేవలం 32 మున్సిపల్ కార్పొరేషన్లు మాత్రమే రూ.13,500 కోట్లు మున్సిపల్ బాండ్ల రుణాలు కలిగి ఉన్నాయని విమర్శిస్తున్నది. దేశ మున్సిపల్ పట్టణ వ్యవస్థలో పెద్దఎత్తున మున్సిపల్ బాండ్ల రుణాలను చొప్పించాలని ఒత్తిడి చేస్తున్నది. ప్రపంచ బ్యాంకు విష ప్రచారాన్ని, విధానాలను భారత దేశ పాలక వర్గాలు తలకెత్తుకొని అమలుకు ప్రయత్నిస్తున్నాయి. ఇప్పటికే ఆస్తి విలువకు ముడిపెట్టి ఆస్తిపన్ను మదింపు పద్ధతిని కేంద్ర బిజెపి ప్రభుత్వం బలవంతంగా అనేక రాష్ట్రాల్లో అమలులోకి తీసుకొచ్చిన విషయం రాష్ట్ర ప్రజలకు తెలిసిందే. ఈ సంస్కరణల అమలులో భాగంగానే మున్సిపల్ బాండ్ల ద్వారా రుణాలను సేకరించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే విశాఖపట్నంలో ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు, నీతి ఆయోగ్ ప్రతినిధుల ఆధ్వర్యంలో రెండు రోజుల వర్క్‌షాప్ నిర్వహించి రుణాల సేకరణకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటించింది. స్థానిక సంస్థల ఆమోదం లేకుండానే ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రుణాల సేకరణకు పూనుకుంది. ఈ రుణాల ద్వారా చేపట్టబోయే మౌలిక సదుపాయాలన్నీ పిపిపి కింద ప్రైవేట్ సంస్థల పరం కాబోతున్నాయి. ప్రపంచ బ్యాంకు, దేశ పాలక వర్గాలు, బూర్జువా మేధావులు చాలా కాలం నుండి పట్టణ మున్సిపల్ సంస్థలపై సాగిస్తున్న దాడి చాలా కుట్ర పూరితమైనది. దీనిని నయా ఉదారవాద సైద్ధాంతిక దాడిగా చూడాలి. వాస్తవంగా మున్సిపల్ పట్టణ వ్యవస్థ దేశ జిడిపి లో దాదాపు మూడింట రెండొంతుల వాటాను ఉత్పత్తి భాగస్వామ్యం చేస్తున్నది. దేశ పన్ను రాబడిలో 90 శాతం ఇక్కడి నుండే వసూలవుతున్నా, పట్టణ సంస్థల ఆదాయం మాత్రం దేశీయ పన్నుల ఆదాయంలో కనీసం ఒక్క శాతానికి కూడా చేరుకోలేదు. పాలకులు ప్రచారం చేస్తున్నట్లు మన దేశంలో మున్సిపల్ పట్టణాలు ఆదాయాన్ని అర్జించ లేకపోవటానికి ప్రధాన కారణం వాటి అసమర్థత కాదు. పాలకుల విధానాల వల్ల అవి నిర్వీర్యం అవుతున్నాయి. దేశ మున్సిపల్ పట్టణ వ్యవస్థ కేంద్ర



రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధుల బదిలీలు, పథకాలు, రుణాలపై ఆధారపడి ఉండటానికి మూల కారణం పన్ను విధించే అధికారం దేశంలో కేంద్రీకృతం కావటమే. వస్తు సేవల పన్ను (జిఎస్టీ) ప్రవేశపెట్టిన తర్వాత దేశంలో పట్టణ వ్యవస్థలు తమ సొంత ఆదాయ వనరులలో 19 శాతం కోల్పోయాయని అధ్యయనాలు తెలియజేస్తున్నాయి. పట్టణ వ్యవస్థలకు సాంప్రదాయ వనరులలో భాగంగా ఉన్న ప్రకటనలు, వినోదపు పన్ను కొన్ని రాష్ట్రాల్లో అక్ట్రాయి, వస్తు ప్రవేశపన్ను జిఎస్టీ పరిధిలో చేరిపోయాయి. వీటికి నష్టపరిహారంగా తిరిగి పట్టణ సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లించటం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల కార్యాలయాలు, ఇతర ఎస్టాబ్లిష్‌మెంట్లు ఆస్తి పన్ను చెల్లించడం లేదు. పైగా ఈ కాలంలో పాలకులు పెద్ద ఎత్తున పరిశ్రమలు, టూరిజం రకరకాల పేర్లతో పెద్ద ఎత్తున ప్రైవేట్ పెట్టుబడిదారులకు భూ కేటాయింపులు చేస్తున్నారు. ఈ బదిలీలపై పట్టణ సంస్థలకు రావలసిన స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ చార్జీలు మినహాయిస్తున్నారు. కనీసం నష్టపరిహారంగా కూడా రాష్ట్ర ఖజానా నుండి ఈ సంస్థలకు తిరిగి ఇవ్వటం లేదు. మరోవైపు రాష్ట్రంలో పట్టణ సంస్థల పరిధిలో వసూలయ్యే సొంత పన్నుల ఆదాయాలను స్థానికంగా వినియోగించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రీకృతం చేసింది. సి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా రాష్ట్ర ఖాతాలోకి నిరంకుశంగా జమ చేసుకున్నది. సకాలంలో తిరిగి చెల్లించకుండా తన ఖర్చులకు వినియోగించుకుంటూ మున్సిపల్ సంస్థలను ఆర్థికంగా నిర్వీర్యం చేస్తున్నది. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ సర్ చార్జీలను గత మూడేళ్ళ నుండి బదిలీ చేయడం లేదు. భవన నిర్మాణ రుసుములు తరలించుకుపోతున్నది. వృత్తి పన్ను సైతం తమ ఖాతాలోకి లాగేసుకుంటున్నది. కేంద్ర పట్టణ పథకాల గ్రాంట్‌లకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వటం లేదు. పైపెచ్చు కేంద్ర పథకాలు, ఫైనాన్స్ కమిషన్ నిధులు అన్నీ పట్టణ మౌలిక సదుపాయాల ప్రైవేటీకరణ, పౌరసేవల వ్యాపారీకరణ, ప్రజలపై పన్నులు, యూజర్ చార్జీల భారాలు, షరతులకు ముడిపెట్టి ఇచ్చేవిగా మార్చేశారు. ఇక ఆంధ్ర రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ప్రతి ఐదేళ్లకు క్రమం తప్పకుండా ఏర్పాటు, దాని సిఫార్సులు, నిధుల బదిలీలను పెద్ద ప్రహసనంలా మార్చేశారు. వాస్తవంగా ఇప్పుడు 7వ రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సులు అమలులో ఉండాలి. 2014 నుండి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం దీనిని గాడి తప్పించేసింది. ఆర్థిక సంఘాన్ని నియామకం చేయకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేసింది. ఆ తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కూడా అదే దారిలో నడిచింది. దీంతో నాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులో లేకుండానే అంతర్ధానం అయిపోయింది. ఐదవ ఆర్థిక సంఘం గతేడాది సమర్పించిన సిఫార్సులను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గత మార్చిలో కొద్దిపాటి నిధులు బదిలీల సిఫార్సులను కూడా ఆమోదించకుండా తిరస్కరించింది. పట్టణ మౌలిక సదుపాయాల ప్రైవేటీకరణ, ప్రజలపై పన్నుల భారాలు, అప్పుల ద్వారా ఆదాయాలు సమకూర్చుకోవాలనే ప్రమాదకర సిఫార్సులను మాత్రం ఆమోదించి అమలులో పెట్టింది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ మున్సిపల్ పట్టణ సంస్థలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఆర్థిక సంఘాల నుండి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధుల బదిలీ, సొంత ఆదాయ వనరులు ఈ కాలంలో తీవ్రంగా బల హీనపడ్డాయి. దీంతో పట్టణ మున్సిపల్ రంగంలో ఆందోళనకర పరిస్థితి నెలకొన్నది. పన్నులు, నిధులు, అధికారాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్దే కేంద్రీకృతం కాగా, పట్టణ సంస్థలకు వికేంద్రీకరించిన 18 రకాల బాధ్యతలు నెరవేర్చటానికి నిధులు లేని పరిస్థితి చోటుచేసుకుంది. అత్యంత ముఖ్యమైన మంచి నీటి సరఫరా, వీధి లైట్లు, రహదారులు, పారిశుధ్యం, మురుగునీటి పారుదల, ఘన వ్యర్థాల నిర్వహణ, శ్మశాన వాటికలు, పార్కులు, సామాజిక భవనాల వంటి వాటి కల్పన, నిర్వహణ కనీస స్థాయిలో కూడా నిర్వర్తించటానికి నిధులు లేని దుస్థితి సృష్టించారు. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సింది పోయి మున్సిపల్ బాండ్ల ద్వారా రుణాలు సేకరించుకోండి, మౌలిక సదుపాయాలు, పౌరసేవల వినియోగదారుల నుండి పన్నులు, యూజర్ చార్జీలు రాబట్టండని బలవంతంగా ముందుకు నెడుతున్నది. వీటన్నింటిని అమ్మకానికి ఉత్పత్తి సరుకులుగా మార్చమంటున్నది. మున్సిపల్ బాండ్ల ద్వారా కూడా అత్యధిక మున్సిపల్ సంస్థలు రుణాలు సమకూర్చుకోవడం అంత సాధ్యమయ్యే పని కూడా కాదు. పథకాల గ్రాంట్‌లకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వటం లేదు. పైపెచ్చు కేంద్ర పథకాలు, ఫైనాన్స్ కమిషన్ నిధులు అన్నీ పట్టణ మౌలిక సదుపాయాల ప్రైవేటీకరణ, పౌరసేవల వ్యాపారీకరణ, ప్రజలపై పన్నులు, యూజర్ చార్జీల భారాలు, షరతులకు ముడిపెట్టి ఇచ్చేవిగా మార్చేశారు. ఇక ఆంధ్ర రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ ప్రతి ఐదేళ్లకు క్రమం తప్పకుండా ఏర్పాటు, దాని సిఫార్సులు, నిధుల బదిలీలను పెద్ద ప్రహసనంలా మార్చేశారు. వాస్తవంగా ఇప్పుడు 7వ రాష్ట్ర ఆర్థిక సంఘ సిఫార్సులు అమలులో ఉండాలి. 2014 నుండి ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం దీనిని గాడి తప్పించేసింది. ఆర్థిక సంఘాన్ని నియామకం చేయకుండా ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేసింది. ఆ తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం కూడా అదే దారిలో నడిచింది. దీంతో నాల్గవ ఆర్థిక సంఘం సిఫార్సులు అమలులో లేకుండానే అంతర్ధానం అయిపోయింది. ఐదవ ఆర్థిక సంఘం గతేడాది సమర్పించిన సిఫార్సులను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గత మార్చిలో కొద్దిపాటి నిధులు బదిలీల సిఫార్సులను కూడా ఆమోదించకుండా తిరస్కరించింది. పట్టణ మౌలిక సదుపాయాల ప్రైవేటీకరణ, ప్రజలపై పన్నుల భారాలు, అప్పుల ద్వారా ఆదాయాలు సమకూర్చుకోవాలనే ప్రమాదకర సిఫార్సులను మాత్రం ఆమోదించి అమలులో పెట్టింది. రాష్ట్రంలోనూ, దేశంలోనూ మున్సిపల్ పట్టణ సంస్థలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి ఆర్థిక సంఘాల నుండి రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన నిధుల బదిలీ, సొంత ఆదాయ వనరులు ఈ కాలంలో తీవ్రంగా బల హీనపడ్డాయి. దీంతో పట్టణ మున్సిపల్ రంగంలో ఆందోళనకర పరిస్థితి నెలకొన్నది. పన్నులు, నిధులు, అధికారాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వద్దే కేంద్రీకృతం కాగా, పట్టణ సంస్థలకు వికేంద్రీకరించిన 18 రకాల బాధ్యతలు నెరవేర్చటానికి నిధులు లేని పరిస్థితి చోటుచేసుకుంది. అత్యంత ముఖ్యమైన మంచి నీటి సరఫరా, వీధి లైట్లు, రహదారులు, పారిశుధ్యం, మురుగునీటి పారుదల, ఘన వ్యర్థాల నిర్వహణ, శ్మశాన వాటికలు, పార్కులు, సామాజిక భవనాల వంటి వాటి కల్పన, నిర్వహణ కనీస స్థాయిలో కూడా నిర్వర్తించటానికి నిధులు లేని దుస్థితి సృష్టించారు. ఈ పరిస్థితిని చక్కదిద్దాల్సింది పోయి మున్సిపల్ బాండ్ల ద్వారా రుణాలు సేకరించుకోండి, మౌలిక సదుపాయాలు, పౌరసేవల వినియోగదారుల ఎందుకంటే బాండ్ల ద్వారా రుణాలు సేకరించాలంటే ముందుగా మున్సిపల్ సంస్థలు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నమోదై ఆ తరువాత క్రెడిట్ ఏజెన్సీల ద్వారా రుణ అర్హత ధృవపత్రాలు పొందాలి. ఈ సంస్థలు కేవలం పట్టణ స్థానిక సంస్థల సొంత ఆదాయాలనే పరిగణలోకి తీసుకుంటాయి. కేంద్ర రాష్ట్ర గ్రాంట్లు, నిధులు, పథకాల ద్వారా వచ్చే బదిలీలను పరిగణలోకి తీసుకోవు. అందువల్ల ఇప్పుడు ఆస్తి పన్ను ఆదాయాన్ని హామీ పెట్టి రాష్ట్ర ప్రభుత్వాలే పట్టణ సంస్థలను అప్పుల్లోకి దించుతున్నాయి. మున్సిపల్ పట్టణ స్థానిక సంస్థలు అభివృద్ధి కావాలంటే కేంద్ర రాష్ట్రాలు నయా ఉదారవాద పంథాని విడనాడాలి. మున్సిపల్ పట్టణ వ్యవస్థను పటిష్టమైన ఆర్థికశక్తి కేంద్రాలుగా పన్నుల ఒడంబడికలను ప్రజా స్వామ్యీకరించాలి. ఆర్థిక సమాఖ్య, సహకార వాదానికి పున: రూపకల్పన నమూనా పటిష్ఠించాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రాజ్యాంగ బద్ధంగా నిర్దేశించిన నిధుల బదిలీలను ఎలాంటి షరతులు లేకుండా బదిలీ చేయాలి. ఈ ఆర్థిక బదిలీలు, గ్రాంట్లు ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలుగా కాకుండా ఉమ్మడి ఆర్థిక వ్యవస్థలోను, సామాజిక అభివృద్ధిలో భాగంగా భావించాలి. అలాగే ఇవి పొందే ఆదాయాలు దానధర్మాలు కావు. ఒక హక్కుగా చూడాలి. పట్టణ సంస్థల ప్రస్తుత సొంత పన్ను ఆదాయ పరిధిని విస్తృతం చేయాలి. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న ఆదాయ పన్ను, జిఎస్టీ వంటి వాటిల్లో స్థానికంగా కొంత భాగాన్ని కేటాయించాలి. అలాగే పట్టణ స్థానిక సంస్థల వనరుల సామర్థ్యాన్ని, సమానత్వాన్ని సాధించటానికి సాధ్యం అవుతుంది. దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించుకొని అమలు చేసుకోవటానికి అవకాశం లభిస్తుంది. పౌరులు, పట్టణ స్థానిక సంస్థల మధ్య పారదర్శకత, జవాబుదారీ బంధాన్ని పెంచుతుంది.

# కార్మిక సంఘాల కన్నెర్ర




**ఏప్రిల్ 01 పల్లె వెలుగు బోధన్,**

లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా బ్లాక్ డే. 29 కార్మిక చట్టాల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు. కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను నిరసిస్తూ కార్మికులు కన్నెర్ర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. బ్లాక్ డేను పాటించారు. 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను కార్పొరేట్లకు బానిసలుగా మార్చే లేబర్ కోడ్లను అడ్డుకుంటామని పలు సంఘాల నాయకులు తేల్చి చెప్పారు. విశాఖపట్నం జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద ప్రదర్శన, అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూడకార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలలో 29 చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా కేంద్ర ప్రభుత్వం మార్పు చేసిందని, ఈ లేబర్ కోడ్స్ అమలు జరిగితే ఎనిమిది గంటల పని విధానం, సంఘం ఏర్పాటు, సమ్మె చేసే హక్కు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర హక్కులను కార్మికులు కోల్పోతారని తెలిపారు. కేవలం కార్పొరేట్ల లాభాల కోసం కార్మిక వర్గాన్ని బానిసలుగా మారుస్తున్నారని విమర్శించారు. విశాఖ పోర్టు ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించారు. భెల్ మెయిన్ గేటు వద్ద, స్టీల్‌ప్లాంట్‌లో నల్లబ్యాడ్జీలు ధరించిన నిరసన చేశారు. హెచ్‌పిసిఎల్ లేబర్ గేటు వద్ద ఆందోళన చేశారు. అల్లూరి జిల్లా పాడేరు ఐటిడిఎ కార్యాలయం గేటు వద్ద కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని, అనకాపల్లిలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పరవాడ ఫార్మాసిటీ, లంకెలపాలెం, పరవాడ, చోడవరం మండలం గోవాడ సుగర్ ఫ్యాక్టరీ వద్ద, అచ్యుతాపురం జంక్షన్‌లోనూ ఆందోళన చేపట్టారు. విజయవాడ లెనిన్ సెంటర్‌లో నిర్వహించిన నిరసననుద్దేశించి సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి.నాగేశ్వరరావు, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. వెంకటసుబ్బయ్య మాట్లాడారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో కార్పొరేట్లకు కొమ్ముకాసే నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకురావడం దుర్మార్గమన్నారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. కర్నూలు కలెక్టరేట్ ఎదుట మెడలో నల్ల కండువాలు వేసుకుని, నల్ల జెండాలు పట్టుకుని నిరసన ప్రదర్శన చేశారు. నంద్యాలలో నిరసన తెలిపారు. విజయనగరంలోని కోట జంక్షన్ వద్ద, పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి, సీతంపేటలో, నెల్లూరు జిల్లా ముత్తుకూరులో పొడవాటి నల్ల బ్యాడ్జిని చేతిలో పట్టుకుని నిరసన చేశారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పాల్గొన్నారు. అనంతపురంలో స్టాక్ పాయింట్ల వద్ద నిరసన తెలిపారు. తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో అంబేద్కర్ విగ్రహం వద్ద, చిత్తూరులో గాంధీ విగ్రహం ఎదుట ఆందోళన చేపట్టారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలోని బాలాజీదాస్ చౌక్ వద్ద, కొవ్వూరులో మున్సిపల్ కార్యాలయం, కోరమాండల్ రైల్వే స్లీపర్ కంపెనీ వద్ద, కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో నిరసన తెలిపారు.

# యుద్ధంతో ఆర్థిక సంక్షోభం తప్పదు

**ప్రజా సమస్యలపై 10 నుంచి 12 వరకు పాదయాత్రలు : కె రామకృష్ణ**

**గుంటూరు జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 01 పల్లె వెలుగు**



ప్రపంచ రాజకీయాల్లో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అనుసరిస్తోన్న విధానాలు ఆందోళనకరంగా ఉన్నాయని సిపిఐ జాతీయ కార్యదర్శి కె రామకృష్ణ తీవ్రంగా విమర్శించారు. గుంటూరులోని సిపిఐ కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇతర దేశాలపై ఒత్తిడి, బెదిరింపులు, యుద్ధ వాతావరణం సృష్టించడం ద్వారా ప్రపంచ శాంతి భద్రతలను ట్రంప్ ప్రమాదంలోకి నెడుతున్నారని అన్నారు. ముఖ్యంగా ఇరాన్‌పై కొనసాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ఇరాన్‌పై యుద్ధ పరిస్థితులు కొనసాగితే అంతర్జాతీయ మార్కెట్లలో ఆయిల్, గ్యాస్ కొరత తలెత్తి అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు. పలు ప్రజా సమస్యలపై ఎన్‌టిఆర్ జిల్లా కొండపల్లి నుంచి ఈ నెల 10 నుంచి 12 వరకు 3 రోజుల పాటు జిల్లాల్లో పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. చివరిగా ఏప్రిల్ 12న భారీ బహిరంగ సభ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా సహా పలువురు వామపక్ష నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ఉద్రిక్తతలు ప్రపంచవ్యాప్తంగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ఇరాన్‌పై యుద్ధ పరిస్థితులు కొనసాగితే అంతర్జాతీయ మార్కెట్లలో ఆయిల్, గ్యాస్ కొరత తలెత్తి అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలు దెబ్బతినే ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మద్దతు ఇవ్వాలని కోరారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, నగర కార్యదర్శి ఆకీటి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com